మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 30 సెప్టెంబరు 2024 పేజీలు 8

నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎదో ఒక నియోజకవర్గం నేతల వైఖరి హాట్‌టాపిక&గా మారుతుంది. గతంలో అచ్చంపేట, కొల్లాపూరు, నాగరకర్నూలు నియోజకవర్గాల నేతలు ఏదో ఒకరకంగా రచ్చకెక్కే వారు. ప్రధానంగా స్వపక్షంలోనే విపక్షం అన్నట్లు కొనసాగిన రాజకీయం ఈ సారి ప్రశాతంగా ఉందన్న పరిస్థితుల్లో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం మరోసారి వార్తల్లోకి ఎక్కుతుంది. గతంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఒకే పార్టీలో ఉన్నా ఉప్పునిప్పులా, ఉత్తర దక్షిణ ధ్రువాల్లా కొనసాగే వారు. ఇటీవలి ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ ,ఎంపికూడా ఒకే పార్టీకి చెందిన వారు కావడంతో రాజకీయం సాఫీగా సాగిపోతున్న క్రమంలో ఇంటిలోనే నిప్పురవ్వలు అంటూ పుకార్లతో కొత్త రాజకీయ దుమారానికి తెరలేచింది.

– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:

# పప్పులు ఉడకకే పుకార్లా

- తండ్రి కొడుకుల మధ్య పబ్బం గడుపుకునే యత్నం
- ఎమ్మెల్యేను తామే గెలిపించామంటూ గొప్పలు
- కష్ట పడేవారికన్నా పైరవీకారులదే హల్‌చల్
- గుట్టురట్టుకావడంతో పైరవీకారులకు చెక్
- తండ్రికొడుకుల మధ్య తగవులంటూ ప్రచారం





తలోదారి

### నిప్పు రవ్వలా? గ్రాఫిక్సా?..

ఈసారి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డా.కూచకుళ్ల రాజేష్ రెడ్డి గెలుపొందగా ఆయన తండ్రి కూచకుళ్ల దామోదర రెడ్డి ఎమ్మెల్సీగా ఇప్పటికే కొనసాగుతున్నారు. పెత్తనంలోతలో దారి అని క్యాడర్ కకావికలం అంటూ ప్రచారం ప్రారంభమైంది. ఎంతోకాలంగా పనిచేసిన కార్యకర్తలను కాదని కొత్తగా వచ్చినవారే పెత్తనం చెలాయిస్తున్నారంటూ కాంగ్రెస్ క్యాడర్‌లో సైతం పెదవి విరుపులు ప్రారంభమయ్యాయి. ఒకే ఇంట్లో నిప్పురవ్వలు నిజమా? తండ్రికొడుకులది అన్నదాంట్లో వాస్తవం ఎంత? ఈ పుకార్ల వెనక స్వ విపక్షనేతల గ్రాఫిక్స్ ఎమైనా ఉన్నాయా అన్న చర్చ రాజకీయ వార్గాలతోపాటు సామాన్యుల్లో సైతం కల్గుతుంది. ఇది కొంతమేర పార్టీ వర్గాలలో గందరగోళానికి ఆస్కారం కల్పిస్తుందన్న అభిప్రాయాలు కూడా వ్యక్త మవుతున్నాయి.

### పప్పులు ఉడకకేనా?..

రాష్ట్ర స్థాయి పరిశీలకులు రాజకీయ విశ్లేషకుల అంచనాలను తారుమారు చేస్తూ ఇటీవలి ఎన్నికల్లో రాజకీయాలకు కొత్త అయిన డా.రాజేష్‌రెడ్డికి ప్రజలు పట్టం కట్టారు. రాజేష్‌రెడ్డి తండ్రి ఎమ్మెల్సీ అయిన దామోదర్ రెడ్డి సుదీర్ఘరాజకీయం, క్రమశిక్షణ, సాత్వికతతోపాటు ప్రత్యర్థి అహంకారం, దురుసుతనం ఫలితంగా స్వపక్షంతోపాటు విపక్షంలోని సామాన్యుల ఆశీర్వాదంతో అందరి అంచనాలను పటాపంచలు చేస్తూ రాజేష్‌రెడ్డికి ప్రజలు పట్టం కట్టారు. ఆవిషయాన్ని దృష్టిలో ఉంచుకుని కక్షసాదింపు చర్యలకు పోకుండా అందరిని కలుపుకుని పోతూ అవినీతికి తావివ్వకుండా అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు తమతర బేదం లేకుండా నిక్కచ్చిగా వ్యవహరిస్తూ వస్తున్నారు.తండ్రికొడుకులు. ఈ క్రమంలోనే కొందరు ఎమ్మెల్యేను కేవలం తామే గెలిపించామన్న ప్రచారం చేసుకుంటూ క్యాంపు కార్యాలయం తమ గుప్పిట్లోనే ఉందన్న భావన కల్పిస్తూ అధికారులకు ఫోన్‌లు చేస్తూ సెటిల్‌మెంట్లకు కొందరు తెరలేపినట్లు తెల్సింది. దానికి అడ్డుకట్ట వేసేందుకు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు యత్నించడంతో ఎమ్మెల్యే అంటే తామే తామంటే ఎమ్మెల్యేనే అన్న ధోరణితో వ్యవహారం కొనసాగించేదుకు ప్రయత్నించిన వారికి కంతగింపుగా మారినట్లు సమాచారం.తమ పప్పులు ఉడకడంలేదని గ్రహించి తప్పుడు ప్రచారాలకు తెరలేపారన్న వాదన కూడా బలంగా వినిపిస్తున్నది.

### వార్నింగ్‌లతో వక్ర ప్రచారం..

ఎమ్మెల్యే గెలుపులో ప్రతికార్యకర్త భాగస్వామ్యం ఉందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఐతే ఆ గెలుపును ఓన్‌చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న కొందరు పైరవీలకు, అక్రమాలు, అవినీతిపనులకు

మిగతా 2లో

## సమాజ మనుగడలో
# విద్యా వ్యవస్థ కీలకం

- ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** సమాజ మనుగడలో విద్య వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని రాంప్రసాద్ బ్యాంకెట్ హాల్‌లో టిఆర్ఎస్ఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు ప్రైవేట్ పాఠశాల జిల్లా అధ్యక్షులు బాబు నాయుడు, గౌరవ అధ్యక్షులు బీచుపల్లి పుష్పగుచ్ఛం ఇచ్చి సభ ప్రాంగణంలోకి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతి దేవి చిత్రపటానికి పూజా కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ప్రవేట్ స్కూల్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి మెమొంటో, ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే ను జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులు శాలువా మెమొంటో తో ఘనంగా సత్కరించారు. ప్రైవేటు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ప్రభుత్వ స్కూల్ ప్రైవేటు స్కూల్ రెండు రెండు కండ్ల లాంటివని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ప్రైవేటు స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందుతున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్యారంగం అభివృద్ధి చెందాలని, విద్యతోనే ప్రతిదీ సాధ్యమవుతుందన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించి విద్యార్థుల భావి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ఇటీవలే ఒక ప్రైవేటు స్కూల్లో అనుకోకుండా జరిగిన సంఘటనలో ఏ విధంగా అయితే ప్రైవేటు స్కూల్ టీచర్స్ ఉపాధ్యాయులు ఒక తాటిగా కలిసిమెలిసి ఉన్నారో.. అదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రతి ఒక్క విషయంలో ప్రైవేటు స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు ఏక తాటిపై వచ్చి మీ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు కురమన్న, నరేందర్ రెడ్డి, జిల్లా ప్రైవేటు అసోసియేషన్ అధ్యక్షుడు బాబు నాయుడు, గౌరవ అధ్యక్షుడు బీచుపల్లి, కార్యవర్గ సభ్యులు, ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రైవేట్ టీచర్లకు డబుల్ బెడ్రూం ఇండ్లు

- 'బంద్'లకు ప్రైవేట్ స్కూళ్లు మద్దతివ్వొద్దు
- కార్పొరేట్ హంగులకు తల్లిదండ్రులు మోసపోవద్దు
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి




**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** ప్రైవేటు పాఠశాలల్లో చాలీచాలని జీతాలతో బతుకుతున్న పేద టీచర్లకు డబుల్ బెడ్రూం ఇళ్లను ఇప్పించడానికి కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. రాజకీయ పార్టీలు బంద్ లకు పిలుపునిచ్చినప్పుడు ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు బంద్‌కు మద్దతిస్తూ తమ స్కూళ్లను బంద్ చేయడం మానుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్చర్ల కేంద్రంలోనీ చంద్ర గార్డెన్లో ఆదివారం ఏర్పాటుచేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్చర్ల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా

మిగతా 2లో

# కష్టపడే ప్రతి ఒక్కరికి ఫలితం ఉంటుంది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్కరికి ఫలితం ఉంటుంది అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్‌లో రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ట్రైకార్ ) చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్‌కి లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1976 లో బంజారాలు సంఘటితంగా ఉద్యమం చేస్తే నాడు రిజర్వేషన్ సాధన సాకారం జరిగింది అని, ఈ లంబాడి జాతి వెనకబాటు తననాన్ని రూపుమాపేందుకు మళ్ళీ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో మాతాండా మా రాజ్యం అనే నినాదంతో మారుమోగిందని ఆయన స్పష్టం చేశారు. ఒక లక్ష్య సాధన కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిస్వార్థంగా 5000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, తెలంగాణ భావజాలాన్ని ప్రజలకు అందించిన గొప్ప నాయకుడు బెల్లయ్య నాయక్ అని కొనియాడారు. కోట్ల మంది లంబాడి జాతి మాట్లాడే లంబాడీ భాష కు ఉన్న లిపి రాజ్యాంగం లోని 8 వ షెడ్యూల్ లో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. మాతృభాషలో చదువుకొంటే ఎన్నో లాభాలు ఉన్నాయని, 8వ షెడ్యూల్ లో లిపిని చేర్చితే పిల్లలు చదువుకొనే పాఠ్యపుస్తకాలు కూడా లంబాడి భాషలోనే ఉంటాయని, అంతేకాదు మన సంస్కృతి, మన సాంప్రదాయం ప్రపంచానికి పరిచయం చేయడానికి కూడా ఈ లిపి ఉపయోగపడుతుంది అని ఆయన చెప్పారు. బెల్లయ్య నాయక్ చట్టసభల్లో ఉండి ఉంటే

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
సోమవారం
30 సెప్టెంబరు 2024

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు అడ్వకేట్ రాజేందర్‌ను సన్మానించిన ఐఎన్‌టియుసి నేతలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ రాజేందర్ గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఆదివారం ఐఎన్టీయూసీ నేతలు అడ్వకేట్ రాజేందర్ ను కలిసి శాలువా కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు అయిన అడ్వకేట్ రాజేందర్ ను జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియామకం చేసినందుకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని ఆ గుర్తింపు ఈనాడు రాజేందర్‌కి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ, సలహాదారు రామ్ నాయక్ వెంకటేష్, ఉప్పునుంతల మండల ఐఎన్టీయూసీ అధ్యక్షులు రామచంద్రయ్య, బల్మూరు మండల ఉపాధ్యక్షులు రాజు తాలూకా సభ్యులు, మరియు బల్మూరు మండల ప్రధాన కార్యదర్శి స్వామి గౌడ్,రఘు, మండల ఉపాధ్యక్షులు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మెప్మా సదస్సుకు తరలిన ఆర్పీలు



**అమరచింత, మేజర్ న్యూస్:** హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిఐటియు అనుబంధంగా తెలంగాణ మెప్మా ఆర్పీల యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సదస్సుకు అమరచింత మునిసిపాలిటీ నుంచి రిసోర్స్ పర్సన్స్‌లు హైదరాబాద్ తరలి వెళ్లారు. సదస్సులో అమరచింత మున్సిపాలిటీ ఆర్పిలు ఖాజ, సంగీత, రాజేశ్వరి, నాగమణిలు సిఐటియు సభ్యత్వాన్ని తీసుకున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలలో పనిచేస్తున్న మెప్మా ఆర్పీలకు ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రాట్యూటిని ఆర్పీలకు అందేటట్లు ఏర్పాటు చేయాలని ఆర్పీలు కోరారు. అదేవిధంగా మెప్మా ఆర్పి లకు ఇన్సూరెన్స్, తదితర సంక్షేమ పథకాలన్నీ అమలయ్యేటట్లు ప్రభుత్వం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం హర్షం వ్యక్తం చేసిన ప్రజలు, ప్రయాణికులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలోని ఒకటవ వార్డు, రెండవ వార్డులో గల ఆర్మీ అలీ ఇంటి నుంచి వాటర్ ట్యాంక్ వరకు అలాగే తోట్ల శంకరయ్య ఇంటి నుంచి ఈదమ్మ నర్సింలు ఇంటి వరకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నిధులతో ఆదివారం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. గత కొన్ని రోజుల నుండి సిసి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని... ఆయా వార్డు ప్రజలు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఆయన 20 లక్షల ఎమ్మెల్యే నిధులతో 600 మీటర్ల మేర సిసి రోడ్డు ఏర్పాటుకు కృషి చేసినట్లు వారు తెలిపారు. సిసి రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల పలువురు వార్డు సభ్యులు, ప్రయాణికులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, రాజపూర్ గ్రామ ప్రజలు, యువకులు ఉన్నారు.

## నేడు చెక్ డ్యాముల ప్రారంభం



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిన్నచింతకుంట మండలంలోని ముచ్చింతల. అప్పంపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన చెక్ డ్యాములను ప్రారంభించేందుకు సోమ వారం దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నట్లు కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి తెలిపారు చెక్ డ్యామ్ ల నిర్మాణాల ప్రారంభోత్సవానికి మండలంలోని ముఖ్య నాయకులు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సేవాదళ్ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొనలని రాఘవేంద్ర రెడ్డి కోరారు

## పప్పులు ఉడకకే పుకార్లా

(మొదటి పేజీ తరువాయి)

అధికారులపై వత్తిడిలకు పూనుకోవడం కొత్తగా ఎన్నికయి రాజకీయాలలో వైట్‌పేపర్‌లా ఉన్న ఎమ్మెల్యేకు, సుదీర్ఘరాజకీయ చరిత్రలో వేలెత్తి చూపించుకోకుండా విలక్షణ నిజాయితీ రాజకీయం చేస్తున్న ఎమ్మెల్సీకి కొందరి వ్యవహారం మచ్చగా మారే పరిస్థితి ఏర్పడినట్లు తెల్సింది. రాజకీయాలకు కొత్త కావడంతో వ్యక్తులను సరైన అంచనాలు వేయడంలో ఇంకా పరిణతి చెందని ఎమ్మెల్యేకు తప్పుడు సమాచారం ఇస్తుండటం తనవారే కదా అని నమ్మి వారడిగిన పనుల విషయంలో అప్పటికప్పుడే స్పందించి అధికారులకు చెప్పడం ,కొందరు పోలీస్ ఇతర శాఖల అదికారులు సైతం అక్రమార్కులతో చేతులు కలుపుతూ ఎమ్మెల్యే చెప్పాడన్న నెపంతో డబుల్ గేమ్ అడుతుండటం ఆతర్వాత అసలు వాస్తవాలు వెలుగులోకి రావడంతో దాన్ని సరిదిద్దే క్రమంలో తనకున్న అనుభవం, సమాచారంతో తప్పుడు పనులకు తండ్రి ఎమ్మెల్సీ చెకం పెట్టే యత్నం చేయడంతో దాన్ని తండ్రికొడుకుల మధ్య స్పర్ధలుగా పార్టీకి చెందిన కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇక ఎంతో కష్ట పడి ప్రతిపక్షంలో కేసులు అరెస్టులు దాడులు ఎదుర్కున్న కార్యకర్తలకన్నా గతంలో విపక్షంలో ఉండి అక్రమార్కులుగా పేరు పొందిన వారికి స్వంతపార్టీ వారే పైరవీకారులుగామారి పనులు చేయిస్తున్నారంటూ ఆరోపణలున్నాయి .ఈ విషయంలో సైతం నిజమైన కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నట్లు తెలుస్తుంది. మరో ప్రదానకారణం ఉమ్మడి జిల్లా స్తానిక సంస్తల ఎన్నికల సందర్భంగా రాష్ట్ర పార్టీ పాలసీలో భాగంగా బిఆరఎసనుడి గెలుపొందిన ఎంపిటిసిలు , మున్సిపలం కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకోవడంతో గ్రామీణ పట్టణప్రాంతంలో పాత కొత్తనేతలు కార్యకర్తల మధ్య విబేదాలు ప్రారంభమయ్యాయి. ఐతే ఈ విషయంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి గానీ ఆయన తండ్రి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలు పలు సందర్భాలలో తన గెలుపుకు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందన్న విషయాన్ని స్పష్టం చేశారు. ఐతే త్వరలోనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయాలు ఎలా ఉంటాయోనన్న సందిగ్దంలో తమకు ప్రాధాన్యత ఏమైనా తగ్గుదుందా అన్న మిమాంసలో పార్టీకోసం కష్టపడ్డ కార్యకర్తలుండటం కూడా పార్టీ క్యాడర్‌లో కొంత నిరుత్సాహం కలిగిస్తున్నదంటున్నారు.

***చెక్‌పెట్టడంతో ...*** ఎన్నికల తర్వాత సన్మానాలు ఇతరకార్యక్రమాలంటూ బిజిగా ఉండటం, ఎంపి ఎమ్మెల్సీ ఎన్నికలు వరసగారావడంతో పాలనపై దృష్టిపెట్టే సమయం లేకుండా పోవడంతోపాటు కొత్త ఎమ్మెల్యే అవగాహన చేసుకోవడానికి కూడా కొంత సమయం పట్టింది. ఈలోగానే స్వపక్షీయులే తండ్రి కొడుకుల వద్దకు వేర్వేరుగా వెల్లి తమ పబ్బం గడుపుకునేందుకు యత్నించారు. కొంతకాలం ఎవరు ఏంచేస్తున్నారు, తమవారిలో తప్పుడు పనులు చేస్తున్న వారెవరు అన్న విషయంలో అస్పష్టత ఉండేది ఐతే పరస్పర విరుద్దంగా జరిగిన కొన్ని సంఘటనలతో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు అప్రమత్త మయినట్లు తెల్సింది. పరిస్థితులను చక్కబెట్టే క్రమంలో వస్తున్న సైడ్ ఎఫెక్టుల ఫలితమే ఈ దుష్ప్రచారం అన్న వాదనలు కూడా కాంగ్రెస్‌లోని కొందరు అంటున్నారు.

## స్నేహ బంధం అపురూపమైనది



**తెలకపల్లి మేజర్ న్యూస్** అన్ని బంధాల కన్నా స్నేహబంధం అపురూపమైనది స్థిరమైనది అని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 1991 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల కేంద్రంలోని ఇరువేంటి చెన్నయ్య విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ స్నేహబంధం ఎంతో విలువైందని ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు 33 సంవత్సరాలుగా ఎక్కడెక్కడో స్థిరపడ్డ స్నేహితులు ఒక్కసారిగా కలుసుకోవడంతో యోగక్షేమాలు తెలుసుకొని ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏం నరహరి, నరేందర్, మోహనాచారి, వేణుగోపాల్ రెడ్డి, రాములు, రామచందర్, చింత కృష్ణయ్య గోరేటి శ్రీరాములు భాస్కర్ రాములు గౌడ్ రామకృష్ణారెడ్డి ఇబ్రహీం అనిత, నాగరాణి, జ్యోతి, నివేదిత, అరుణ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 1991-92టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని గీతం పాఠశాలలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శంభులింగం,, నారాయణ రావు మాట్లాడుతూ 33 ఏళ్ల క్రితం నాటి విద్యార్థులు పెరిగి పెద్దవారై ఉన్నత చదువులతో ఉద్యోగాల్లో వ్యాపారాల్లోనూ స్థిరపడటం పట్ల సంతోషించారు. కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటూ తమ పిల్లలను ఉన్నత స్థానాలకు చేర్చాలని కోరారు. అంతకుముందు పూర్వ ఉపాధ్యాయులను శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థినిలు విద్యార్థులు, సత్య నారాయణ బిజెపీ మండల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి కార్యకర్తలకు అండగా ఉంటా: ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బాల్ రాజ్ తండ్రి అనారోగ్యంతో హైదరాబాద్ అపోలో హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇంకా మెరుగైన చికిత్స కోసం అవసరమైన సహాయాన్ని అందించేందుకు బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు.

## పేద ప్రైవేట్ టీచర్లకు డబుల్ బెడ్రూం ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపికైన వారికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ నేపథ్యంలోనే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ తన దృష్టిలో విద్య అనేది లాభాపేక్ష లేని రంగమని చెప్పారు. తాను విద్యాభివృద్ధి కార్యక్రమాలకే తొలి ప్రాధాన్యత ఇస్తానని, జడ్చర్ల నియోజకవర్గంలోని విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రైవేటు టీచర్లకు సరిపడా వేతనాలు ఉండవని, ఈ కారణంగా వారు అనేక ఇబ్బందులు పడుతుంటారని చెప్పారు. ఈ కారణంగానే ఇంకా అనేక మంది టీచర్లు పేదరికంలోనే ఉన్నారనే విషయం తనకు తెలుసన్నారు. కోవిడ్ సమయంలో ప్రైవేట్ టీచర్లే అందరి కంటే ఎక్కువగా ఇబ్బంది పడ్డారని గుర్తు చేసారు. ఇలాంటి వారందరినీ దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం కృత్రిమ మేధ సాయంతో పని చేసే రేషన్ కార్డు, హెల్త్ కార్డులను కూడా జారీ చేయబోతోందని తెలిపారు. ప్రభుత్వ టీచర్లయినా, ప్రైవేటు టీచర్లయినా పిల్లల భవిష్యత్తు పూర్తిగా వారి మీదనే ఆధారపడి ఉంటుందని, టీచర్లు చూపిన బాటలోనే పిల్లలు తమ భవిష్యత్తును మల్చుకుంటారని అభిప్రాయపడ్డారు. అందుకే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పెద్ద కార్పొరేట్ స్కూళ్ళలో కూడా స్థానికులే టీచర్లుగా ఉంటారని, అక్కడ కూడా అవే పాఠాలు, అవే పరీక్షలు ఉంటాయని తల్లిదండ్రులు తెలుసుకోవాలని, కార్పొరేట్ హంగులు చూసి మోసపోయి ఫీజులను చెల్లించడానికి ఆస్తులను అమ్ముకోవాలన్న ఆలోచనలకు స్వస్తి పలకాలని హితవు చెప్పారు. ఏ పాఠశాలలో బాగా పాఠాలు చెబుతారో తెలుసుకొని ఆ పాఠశాలలో తమ పిల్లలను చేర్చడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జడ్చర్లలో ఇళ్లు లేని నిరుపేదలు ఇంటి కోసం దరఖాస్తులు పెట్టుకుంటే వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పించడానికి కృషి చేస్తానని అనిరుధ్ హామీ ఇచ్చారు. లక్ష, రెండు లక్షలు ఇస్తే డబుల్ బెడ్రూం ఇల్లు వస్తుందన్న ప్రచారాన్ని నమ్మకూడదని, డబుల్ బెడ్రూం ఇంటి కోసం ఎవరికీ ఒక్క రుపాయికి కూడా ఇవ్వకూడదని స్పష్టం చేసారు. రాజకీయ పార్టీలు ఇచ్చే బంద్ పిలుపులకు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు స్పందించకూడదని, తమ పాఠశాలలను బంద్ చేయకూడదని కోరారు. రికగ్నైజ్డ్ స్కూళ్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అయూబ్, కార్యదర్శి నరేష్, కోశాధికారి గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు బాదిమి శివకుమార్, అశోక్ యాదవ్, నిత్యానందం, బుక్కా వెంకటేశం, మినాజుద్దీన్, బి.వెంకటయ్య, గోప్లాపూర్ యాదయ్య, ఎర్ర ఆనంద్,సుంకసారి రమేష్,కుమ్మరి రాజు, అయ్యన్న, కాట్రపల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## కష్టపడే ప్రతి ఒక్కరికి ఫలితం ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ, ఎస్టీ, బీసీల గొంతు వినిపించేవారని, భవిష్యత్తు లో ఆయన ఇంకా ఉన్నత పదవులను అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. లంబాడీ సమస్యల పరిష్కారానికి నావంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ట్రైకార్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డాక్టర్ సుజాత బెల్లయ్య నాయక్, ముడావత్ రాంబల్ నాయక్, ముడావత్ రఘు నాయక్ , కైలాశ్ నాయక్, అంజయ్య గౌడ్, ఇస్లావత్ చందర్ నాయక్, రాములు నాయక్, రాజు నాయక్, డాక్యా నాయక్, తులసి రాం నాయక్, మరియు లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ అంతరాయం - ఏడిఈ

**అలంపూర్ మేజర్ న్యూస్:** 30.09.2024 సోమా వారం నాడు 33/11%ఖఎ% జల్లాపూర్ సబ్-స్టేషన్ లోని 11%ఖఎ% జల్లాపూర్ లైను క్రింద డామేజ్డ్ పోల్స్ మార్చుటా మరియు ఇంటర్మీడియట్ పోల్స్ వేయుట జరుగును. కావున ఉదయం 09:30 నుండి 01.30 గంటల వరకు జల్లాపూర్ బోరవెల్లి పల్లెపాడు చందూర్ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏ డి ఈ సయ్యద్ చిన్నమబుల్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులందరూ పైవిషయాన్ని గమనించి సహకరించగలరని కోరారు.

## ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు



**అమరచింత, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అమరచింత మున్సిపాలిటీలోని ఒకటవ వార్డులో ఆదివారం బిజెపి బూత్ స్థాయి నాయకులు ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్, జిల్లా నాయకులు మేర్వ రాజు లు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది దేశవ్యాప్తంగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న వివరాలను ప్రజలకు తెలియజేస్తూ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువకులు, మహిళలు బిజెపికి ఆకర్షితులై స్వచ్ఛందంగానే బిజెపి సభ్యత్వాన్ని తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా బిజెపి ని బలోపేతం చేసేందుకు కార్యకర్తలందరూ సైనికుల పనిచేస్తున్నారని తెలిపారు. బిజెపి రాష్ట్ర పిలుపుమేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు తోకలి శ్రీనివాసులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షులుగా అబ్దుల్ జావిద్



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమకా రుల మండల అధ్యక్షులుగా అబ్దుల్ జావిద్ ను ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగిం ది. తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షులు మాట్లాడుతూ, మండలంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలను కల్పించడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన ఆమె ఇచ్చారు. మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. నాపై నమ్మకం నుంచి మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లా ఉద్యమకారుల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు కృష్ణా ముదిరాజ్, మల్లయ్య యాదవ్, రమేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలం కొత్లాబాద్ గ్రామపం చాయతీ లోని ఉన్న నిరుపేదలకు గుంజ్ స్వచ్ఛంద సంస్థ రమేష్ ముదిరాజ్ వారు అందిస్తున్న మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి ఆధ్వర్యంలో దుస్తులు నిత్యాసర వస్తువులు పంపిణీ చేశారు. మండలంలో ఉన్న నిరుపేదలను గుంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, వెంకటయ్య ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు సహజం : సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** ఏ ఉద్యోగంలోనైనా బదిలీలు సహజమని కానీ తాను చేసే పనితీరు బట్టి అక్కడి ప్రజల మనసులో ఉండిపోతారని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎస్సై జగన్మోహన్ అన్నారు. బదిలీపై అలంపూర్ కు వెళ్లిన మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఆదివారం లింగాల రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ 12 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు లింగాల మండల వ్యవసాధికారిగా పనిచేస్తూ రైతాంగానికి అండగా నిలిచారని కొనియాడారు. విధి నిర్వహణలో ఎన్నో ఒత్తిడిలో ఎదుర్కొంటున్న ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతుల సందేహాలను నివృత్తి చేసేవారని అన్నారు. ఎప్పటికప్పుడు ఆధునిక వ్యవసాయ విధానాల గూర్చి వివరిస్తూ రైతులకు వ్యవసాయం పట్ల మక్కువ పెంచుతూ భరోసా కల్పించారని అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ రైతులను సాగుకు సన్నద్ధం చేయడం తోపాటు రైతులతో ప్రజలతో సత్సంబంధాలతో విధులు నిర్వర్తించారన్నారు. ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూ ఉద్యోగులు తాము పనిచేసే చోట అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ సేవలు చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఏవో నాగార్జున రెడ్డి విధినిర్వహణలో ఇతరులకు స్ఫూర్తిగా నిలిచార న్నారు. ఉత్తమ పనితీరు కనబర్చి తనకంటూ ప్రత్యేక స్థానం నిలుపుకున్నారన్నారు. ఆయన భవిష్యత్ మరింత పేరు గడించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత ఏవో నాగార్జున రెడ్డి మాట్లాడుతూ 2012 సంవత్సరం ఏవో గా ఉద్యోగం పొంది లింగాలతోనే తన సర్వీస్ ప్రారంభమైందని గుర్తుచేశారు. ఈ 12 ఏళ్ల పాటు అందరి సహకారంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ పనిచేయడం వల్లనే ప్రజల మన్ననలు పొందగలిగానని అన్నారు. తనకు వృత్తిలో నైపుణ్యాన్ని, ఎన్నో అనుభవాలు ఇచ్చిన లింగాలలో పనిచేయడం మధురానుభూతి మిగిల్చిందని, నా ఉన్నతిని కాంక్షించిన లింగాలను ఎప్పుడు మరిచిపోనన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు, రైతులు, ఫర్టిలైజర్ డీలర్లు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగాల ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ శివ శంకర్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మాజీ సింగిల్ అధ్యక్షులు కొండల్ రావు, మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, రాజు, లక్ష్మణ్, మల్లయ్య, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా బండల వెంకట రాములు



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా బండల వెంకట రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గద్వాల పట్టణంలోని కెఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ సెక్రటరీ, అబ్జర్వర్ జి.పి.ఫాల్గుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ సెక్రటరీ జి.పి.ఫాల్గుణ మాట్లాడుతూ గద్వాల జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గా ఎన్నికైన బండల వెంకట రాములుకు అభినందనలు తెలుపు అంకిత భావంతో పనిచేయాలని, జిల్లా లో ఫుట్బాల్ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో గద్వాల పేరు తెచ్చేలా సీనియర్ క్రీడా కారులు తీర్చిదిద్దేలా కృషి చేయాలని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో రాణించాలని, క్రీడాకారుల ఎదుగుదల కు జిల్లా అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కష్టపడి ఆడితే ఎప్పటికైనా ఫలితం ఉంటుందని అన్నారు. గద్వాల జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ నూతన సభ్యులులో ప్రధాన కార్యదర్శిగా వి.విజయ్ కుమార్, కోశాధికారిగా త్యాగరాజు, ఉపాధ్యక్షులుగా బషీర్, వెంకట్రాములు (రోషి), విష్ణు, నవీన్, తిరుమలేష్, జగన, అసిస్టెంట్ సెక్రటరీగా శివ నాగరాజు, నగేష్, మధు, జాయింట్ సెక్రటరీగా శ్రీనివాస రెడ్డి, టి. వెంకటేష్ (మండేలా), ప్రశాంత్ గౌడ్, రాజారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆనంద్ కుమార్, చక్రధర్, ఝూడే శ్రీను, లీగల్ అడ్వైజర్ గా పూజారి శ్రీధర్, బండల పాండు, కార్యవర్గ సభ్యులుగా నల్లన్న(పోలీస్), హాలిమ్, చిన్న, కిరణ్, టి.రాజసింహ,టి. శ్రీను హెూంగార్డు, రామకృష్ణ, రాబిన్, విజయ్, క్రిష్ణ, వెంకటేష్ (భద్ర), జయరాంలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డివై ఎస్ఓ బిఎస్. ఆనంద్, ఎస్జిఎఫ్ సెక్రెటరీ జితేందర్, సీనియర్ క్రీడాకారులు నారాయణ, త్యాగరాజు, బషిర్, విష్ణు తదితరులు ఉన్నారు.

## క్రీడారంగానికి పూర్వ వైభవం తెస్తాం - ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్యక్షుడు ఎన్ పి వెంకటేశ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** అందరి సహకారంతో జిల్లాలో క్రీడారంగానికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్పీ.వెంకటేశ్ అన్నారు. జిల్లా కేంద్రం న్యూటౌన్ లోగల సుభాష్ కాంప్లెక్ లో హనుమాన్ యూత్ క్లబ్ కార్యదర్శి పుట్టి సురేష్ చందర్, ఫ్రెండ్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్పీ. వెంకటేశ్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్పీ.వెంకటేశ్ మాట్లాడుతూ స్వతహాగా ఫుట్ బాల్ క్రీడాకారుడైన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు పెద్దపేట వేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, క్రీడల సలహాదారులు ఏపీ.జితేందర్ రెడ్డి,%ఎ%శాట్ చైర్మన్ శివసేనారెడ్డి జిల్లాకు చెందిన వారేనని, వారి సహకారంతో క్రీడారంగం అభివృద్ధి కోసం కృషి చేద్దామని అన్నారు. ప్రతి మూడు నెలలకోసారి జిల్లాలో అంతర్ జిల్లా క్రీడా టోర్నీ నిర్వహించుకుందామని అన్నారు. ఈ డిసంబర్ లేదా జనవరిలో జిల్లాకు చెందిన దాదాపు వెయ్యి మంది సీనియర్ క్రీడాకారులకు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం చేపట్టనున్నామని అన్నారు. హనుమాన్ యూత్ క్లబ్ అధ్యక్షులు వి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణానికి చెందిన రిటైర్డ్ పీడీ బాలయ్య, షూకూర్ బేగ్ ఇతర పీడీలు క్రీడారంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఎన్పీ, వెంకటేశ్ ను పలువురు ఘనంగా సత్కరించారు. హనుమాన్ యూత్ క్లబ్ కార్యదర్శి సురేష్ చందర్, ఉపాధ్యక్షులు వీఎస్ఆర్కే ప్రసాద్, రమేష్ చందర్, దామోదర్ రెడ్డి, నర్సింలు, సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య, కోశాధికారి రామాంజనేయులు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం గురుస్వామి. రాంచందర్ తోపాటు జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్షులు జాకీర్ అడ్వకేట్, సీనియర్ క్రీడాకారులు అమీనుద్దీన్, దస్తగిరి ఖాన్, చెన్న వీరయ్య, జగదీష్ చందర్, సమద్ ఖాన్ పాల్గొన్నారు.

## అక్టోబర్ 2నుండి కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు : జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య




**పాలమూరు మేజర్ న్యూస్ :** అక్టోబర్ 2 నుండి 5 వరకు కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) ఆవిర్భావ వేడుకలు నిర్వహించ నున్నామని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కురుమయ్య అన్నారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు అధ్యక్షతన జరిగిన ఆ సంఘం సమావేశంలో అయన మాట్లాడారు. 1998 అక్టోబర్ 2న కెవిపిఎస్ ఏర్పడిందన్నారు. 26 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా అక్టోబర్లో సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని సంఘం పిలుపు ఇచ్చిందన్నారు.జిల్లాలోని 15 మండలాలు 75 గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేయబోతున్నామన్నారు. కుల వివక్షత,అంటరానితనం,కుల నిర్మూలకై ఎంతో కృషి చేసిందన్నారు.దళితుల సమస్యలపై రాజీ లేని పోరాటం నిర్వహించిందన్నారు. సంక్షేమ హాస్టల విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి పారితోషికం పది లక్షలకు పెంచాలని చేపట్టిన ఆందోళనలు సంఘం ప్రతిష్ట తను పెంచిందన్నారు. దళితులపై జరిగిన దాడులపై ఉద్యమాలు చేస్తూ బాధితుల న్యాయం జరిగే దాకా వారి పక్షాన నిలపడుతుందన్నారు. చర్మకారుల సమస్యలపై ఈనెల 8న జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కేవీపిఎస్ టౌన్ కార్యదర్శి ఆది విష్ణు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, బాలరాజు, టంకర రాములు, నాగరాజు, పాల్గొన్నారు

## తిరుపతి లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీని నిరసిస్తూ... నేడు వి.హెచ్.పి ఆధ్వర్యంలో ర్యాలీ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి లాడ్డూ ప్రసాదంలో జరిగిన కల్తీని నిరసిస్తూ నేడు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. నేడు జిల్లా కేంద్రంలోని శక్తి పీఠం నుంచి శాంతియుత నిరసన ర్యాలీ మొదలుకొని కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హిందూ బంధువులు, వెంకటేశ్వర స్వామి భక్తులు, అయ్యప్ప భక్తులు, శివ భక్తులు, మణికేశ్వరి మాత భక్తులు,భజన సంఘాలు, దేవాలయాల కమిటీలు, వినాయక ఉత్సవ సభ్యులు, రాజకీయాలకు అతీతంగా హిందువులందరూ ర్యాలీలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి పాల్గొంటున్నట్లు నగర కర్యాదర్శి కడుదాస్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనతో తెలిపారు.

## ఆర్థికంగా తురక కాశలు ఎదగాలి - నూతన జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా సయ్యద్ జుబేర్ ఎన్నిక



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాలోని తురక కాశాలు ఆర్థికంగా ,సామాజికంగా ఎదగాలని ఉమ్మడి జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు సయ్యద్ జుబేర్ కోరారు.ఆదివారం మండలంలోని సీతారాంపేట గ్రామంలో జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ జుబేర్, ఉపాధ్యక్షులుగా ఖాజ, ప్రధాన కార్యదర్శిగా గౌస్ ,సహాయ కార్యదర్శిగా జబ్బార్, కోశాధికారిగా మహమ్మద్ ఖాసిం ,గౌరవ అధ్యక్షులుగా దలాల్ హుస్సేన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులు సయ్యద్ జుబేర్ మాట్లాడుతూ తురక కాశల అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తురక కాశలు ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అబుబాకర్. మహబూబ్, మౌలాలి ,పాషా బాయ్, కమ్మ బాయ్, హసన్ భాయ్ ,ఇక్బాల్,కాజా భాయ్, కాశీం ,ఇమామ్ సాబ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆవరణలో అక్టోబర్ రెండవ తేదీన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పురుషులు, మహిళ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డిలో ఈ పోటీలు జరగనున్నాయని పేర్కొన్నారు, ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులను సిల్వర్ జూబ్లీ క్లబ్ ఆవరణలో హాజరుకావాలని, క్రీడాకారులు జనవరి 2 తేదీ 2005 తర్వాత జన్మించిన వారు అయి ఉండాలన్నారు, ఒరిజినల్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. సమాచారం కోసం 8019848013, 9000905215 ఈ నెంబర్లను సంప్రదించాలని కోరారు. జిల్లాస్థాయిలో ఎంపికై గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైతారన్నారు, అదేవిధంగా అక్టోబర్ 4, 5, 6 తేదీలలో 69వ రాష్ట్ర స్థాయి నిర్వహించే జూనియర్ బాలుర, బాలికల బాల్ బెడ్మింటన్ పోటీలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## రేపు సీతారాం ఏచూరి సంస్మరణ సభ

**పాలమూరు మేజర్ న్యూస్:** సిపిఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సంస్మరణ సభను రేపు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో నిర్వహించనున్నామని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ కురుమూర్తి ఆదివారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎంపీ పీ.మధు, మాజీ ఎమ్మెల్సీ సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతా రాములు, ఎమ్మెల్సీ, కవి,వాగేయకారుడు 40 గోరేటి వెంకన్న, స్థానిక ఎమ్మెల్యే యన్నం. శ్రీనివాసరెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్, మాజీ మంత్రి వీఆర్ఏ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ తో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, జెపిఎన్సి చైర్మన్ రవికుమార్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రముఖ న్యాయవాది డెక్కన్ జనార్ధన్, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్,సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్,సిపిఎం ఎల్ మాస్ లైన్ కార్యదర్శి సిహెచ్ రామచందర్, సిపిఐఎం సీనియర్ నాయకులు రామ్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 10:30 గంటలకు సభ ప్రారంభమవుతుందని, సంస్మరణ సభకు పార్టీ సభ్యులు, సానుభూతిపరు లు, పార్టీ అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పి.సుదర్శన్ రావు స్మృతి సంచిక ఆవిష్కరణ

**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధులు పెంటమరాజు సుదర్శన్ రావు స్మృతి సంచిక "మన గాంధీ" అక్టోబర్ రెండున బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం తిరుమల ఫంక్షన్ హాల్ లో ఉదయం 10గంటలకు ఆవిష్కరణ జరుగుతుందని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య ప్రదానకార్యదర్శి పి.వహీద్‌ఖాన్‌లు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులుగా, జాతీయోన్నత పాఠశాల కార్యదర్శి గా మార్కెట్ కమిటి మొదటి చైర్మన్ గా శ్రీపురం గ్రామసర్పంచ్ గా వివిధ సేవలందించి అనేక సామాజిక సంఘసంస్కరణలకు ఉద్యమించిన సుదర్శన్ రావు జీవిత చరిత్రను ఒక పుస్తకంగా తీసుకొచ్చామని తెలిపారు. సిని రచయిత పరిశోధకులు హెచ్.రమేష్ బాబు సంపాదకత్వంలొ వచ్చిన "మన గాంధీ " పెంటమరాజు సుదర్శన్ రావు స్మృతి సంచిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ,స్థానిక పార్లమెంట్ సభ్యులు మల్లురవి తదితరులు హజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి కవులు కళాకారులు బందుమిత్రులు విద్యార్లు కుటుంబ సభ్యులు అందరు హజరై విజయవంతం చేయగలరని కోరారు.

## సత్యసాయి పథకానికి పూర్వ వైభవం తీసుకొస్తాం : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




**మక్తల్ మేజర్ న్యూస్** మక్తల్ నియోజవర్గం పక్కనే కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణానది నుంచి నీటిని తీసుకొచ్చే సత్యసాయి పథకాన్ని కాదని... ఎక్కడో 360 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీశైలం బ్యాక్ వాటర్ సమీపంలో ఏలూరు నుంచి నీటిని తీసుకువచ్చే మిషన్ భగీరథ పథకాన్ని గతంలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూర్తిగా వ్యతిరేకించామని... మిషన్ భగీరథ పై పూర్తిగా ఆధారపడి సత్యసాయి పథకాన్ని నిర్లక్ష్యం చేశారని దాని ఫలితంగానే మక్తల్ తో పాటు ఇతర నియోజకవర్గంలోనూ నీటి ఎద్దడి సమస్య వచ్చిందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దుయ్యబట్టారు. గత 20 ఏళ్లుగా మక్తల్ తో పాటు 100కు పైగా గ్రామాలకు తాగునీటినందిస్తున్న సత్యసాయి పథకాన్ని పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకొస్తామని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. 1999లో సత్యసాయి తాగునీటి పథకం పనులు ప్రారంభించి 2001లో పూర్తిచేసి ..దాదాపు 42 కోట్ల రూపాయల వ్యయంతో 112 గ్రామాలకు నీళ్లు ఇచ్చేవారని అన్నారు. మూడు క్లస్టర్లలో భాగంగా మక్తల్ క్లస్టర్లో 86 గ్రామాలు, జూరాల క్లస్టర్లో 18 గ్రామాలు, జడ్చర్ల క్లస్టర్ లో 8 గ్రామాలకు నీళ్లు ఇచ్చారని.. 2001లో ఈ పథకాన్ని ఆర్డబ్ల్యూఎస్ కు అప్పగించారని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కమిటీ ఏర్పాటు చేసి, కలెక్టర్ చైర్మన్గా, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ కార్యదర్శిగా, మక్తల్ ,అమరచింత, జడ్చర్ల ఎమ్మెల్యేలు, ఎస్పీ ,సత్యసాయి ట్రస్ట్ మెంబర్ ను సభ్యులుగా నియమించారని తెలిపారు. 2019 వరకు సత్యసాయి తాగునీటి పథకాన్ని ఎల్ అండ్ టీ కంపెనీ చూసిందని.. ఆ తర్వాత మిషన్ భగీరథంలో విలీనం చేశారని అన్నారు. 2022 వరకు మెగా కంపెనీ మెయింటెనెన్స్ చేయగా.. ఆ తర్వాత పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. గతంలో 2017లో సత్యసాయి పైప్ లైన్ డామేజ్ అయితే దాదాపు మూడు నెలలపైగా నీటి సరఫరా ఆగిందని.. అప్పట్లో పెద్ద ఎత్తున నిరసన దీక్షలు చేపట్టారని.. చివరకు అప్పటి కలెక్టర్ రోనాల్డ్ రోస్ 46 లక్షలతో పైప్ లైన్ పునరుద్ధరించి నీటిని అందించారని గుర్తు చేశారు. 360 కిలోమీటర్ల దూరంలో ఏలూరు నుంచి నీళ్లు తీసుకురావడం కరెక్టా.. లేక 25 కిలోమీటర్ల దూరంలో కృష్ణా నది నుంచి సత్యసాయి పథకం ద్వారా నీళ్లు తీసుకురావడం సరైన పద్ధతా అనేది ప్రజలే తేల్చి చెప్పాలని అన్నారు. సత్యసాయి పథకాన్ని పునరుద్ధరించి మక్తల్ ప్రాంత ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు 430 కోట్లతో రామన్ పాడు తరహాలో సంగంబండ నుంచి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసుకొని మక్తల్ నియోజకవర్గంకు పూర్తిస్థాయిలో... నారాయణపేట, దేవరకద్రలకు పాక్షికంగా నీటిని అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేస్తామని భరోసా ఇచ్చారు. గతంలోనే ఏలూరు నుంచి నీళ్లు తేవడాన్ని తాను జడ్పిటిసిగా ఉన్నపుడే వ్యతిరేకించానని... సత్య సాయి పథకాన్ని పూర్తి నిర్లక్ష్యం చేసి ఇప్పుడు తమపై బురద చల్లాలని అనుకోవడం సరికాదని హితవు పలికారు. మక్తల్ ప్రాంత ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే అయ్యానని.. మక్తల్ ప్రజలకు సేవ చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని.. నీటి సమస్యపై శాశ్వత పరిష్కారం దిశగా తన చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి ,చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్ కుమారగుప్తా, బి.గణేష్ కుమార్,బోయ రవికుమార్, గొల్లపల్లి నారాయణ, ఆనంద్ గౌడ్, సాయి ఫైనాన్స్ శీను ,కే .నాగేందర్, వల్లంపల్లి లక్ష్మణ్ , కావలి తాయప్ప, మహమ్మద్ నూరుద్దీన్, మందుల నరేందర్ ,అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, శంషాద్దీన్, గుడెబల్లూర్ నాగరాజ్ ,సాదిక్, అఫ్రోజ్, పూజ శివ, సురేష్ కుమార్, కల్లూరి గోవర్ధన్, మిస్కిన్ నాగరాజ్, అశోక్ గౌడ్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమాజాన్ని కదిలించేదే అసలైన కవిత్వం : ఆచార్య దార్ల వేంకటేశ్వర రావు

### - ఘనంగా పాలమూరు సాహితి అవార్డు ప్రదానోత్సవం - "హరితస్వప్నం" పుస్తకావిష్కరణ సభ



**పాలమూరు మేజర్ న్యూస్ :** సమాజాన్ని కదిలించేదే అసలైన కవిత్వమని, అలాంటి కవిత్వమే ఎప్పటికీ నిలుస్తుందని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య దార్ల వేంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం పాలమూరు సాహితి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోని కాళోజీ హాల్ లో జరిగిన పాలమూరు సాహితి అవార్డు – 23 ప్రదానోత్సవం, "హరితస్వప్నం" పుస్తకావిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా, పుస్తకావిష్కర్తగా పాల్గొని ప్రసంగించారు. పాలమూరు జిల్లా కవులకు నిలయమని, ఇక్కడి కవులు తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేశారన్నారు.నాటి నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. కవి ఎప్పుడూ సమాజంలో నిలిచే కవిత్వం రాయాలన్నారు. పాలమూరు సాహితి అందిస్తున్న సేవలు అభినందించారు.2023 సంవత్సరానికి ప్రముఖ కవి డాక్టర్ బాణాల శ్రీనివాసరావు రచించిన "రాత్రి సింఫని" కవితాసంపుటికి అవార్డు రావడం దక్కడం కవికి దక్కిన గౌరవమన్నారు. ప్రముఖ న్యాయవాది వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి,విశిష్ట అతిథి ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్, కవి బోల యాదయ్య,కాళోజీ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి కోట్ల వేంకటేశ్వర రెడ్డి,కవి డా. బాణాల శ్రీనివాసరావుమాట్లాడారు. పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు ఐదువేల నూటపదహార్ల నగదు బహుమతిని అందజేశారు. అలాగే "హరితస్వప్నం" పుస్తకాన్ని ప్రముఖ న్యాయవాది బుర్రి వెంకట్రామారెడ్డికి కోట్ల వేంకటేశ్వర రెడ్డి అంకితం చేశారు. కార్యక్రమంలో ఎం.వి.ఎస్. డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె.కృష్ణమూర్తి, పాలమూరు సాహితి అధ్యక్షులు, అవార్డు వ్యవస్థాపకులు డా. భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు : యస్.ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, సిహెచ్ ..ఐలయ్య ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మహబూబ్ నగర్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో షూటింగ్ బాల్ జూనియర్స్ బాల బాలికల నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల ఎంపికలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు బి. కొండయ్య స్థానిక యస్.ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొంది కూడా సొంత ఖర్చులతో విశ్రాంత పిఈటి బి.గోపాలం క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని, క్రీడల వలన చాలా లాభాలు ఉన్నాయని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, మానసిక ఉల్లాసము ,శారీరక ధృఢత్వం ,సంపూర్ణ ఆరోగ్యము ,సమాజంలో గౌరవం ఉంటుందని వారు అన్నారు.బి.గోపాలము మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి 200 మంది బాలబాలికలు పాల్గొన్నారనీ,ఈ క్రీడలలో క్రీడా ప్రతి పని చాటిన బాలబాలికలను ఎంపిక చేసి, అక్టోబర్ 3 నుండి 5 వరకు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు ప్రసన్న బట్ ,శరణప్ప,పి.డి లు విష్ణువర్ధన్, ఎన్. రాఘవేందర్ ,రమేష్ కుమార్, దామోదర్ ,మీనా కుమారి ,బి. పుష్ప ,పి .సౌమ్య ,శ్రీవాణి, బి. దీప ,శ్రీలత, అనిత ,సాయి, విష్ణువర్ధన్, ఉమాదేవి, స్వరూప ,పుష్పలత, రేణుక, రెండు వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సన్నిధి ఆశ్రమానికి రిలయన్స్ స్మార్ట్ చేయూత

### - రూ: 24 వేల విలువ చేసే నిత్యావసర సరుకుల వితరణ - అభినందించిన రెడ్ క్రాస్ ప్రతినిధులు



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏనుగొండ లో నిర్వహిస్తున్న సన్నిధి ఆశ్రమానికి స్థానిక రిలయన్స్ స్మార్ట్ చేయూతను అందించింది. ఆదివారం సన్నిధి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిలయన్స్ స్మార్ట్ స్టోర్ మేనేజర్ రమేష్, ఏ ఎస్ యం నర్సిము లు రూ: 24 వేల రూపాయల విలువ చేసే బియ్యం, పప్పు, ఆయిల్, ఉప్మా రవ్వ, గోధుమ పిండి, ఇడ్లి రవ్వ,స్వీట్స్, జ్యూస్ తదితర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ అంబటి నటరాజ్, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ జి.రమణయ్య, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ లు మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు రిలయన్స్ స్మార్ట్ నిత్యావసర సరుకులు ఉచితంగా అంద జేయడం అభినందనీయం అన్నారు. ప్రతి ఏటా సన్నిధి ఆశ్రమానికి సహకారం అందించడంపై హర్షణీయం అన్నారు. రిలయన్స్ స్మార్ట్ స్టోర్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతను ఇవ్వడం లో రిలయన్స్ స్మార్ట్ ముందు ఉ%శీ%టుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్నిధి ఆశ్రమం సూపరింటెండెంట్ వెంకటేశ్వర మ్మ, రాజేశ్వరి, రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగులు నర్సిములు, శివ కుమార్ , సాయి కుమార్, కురుమయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తి స్వరూపిణి జోగులాంబ బ్రహ్మోత్సవాలు

**- తెలంగాణ రాష్ట్రంలో ఏకైక జోగులాంబ దేవాలయం**
**- తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనం**
**- భక్తులకు కొంగుబంగారమైన అమ్మవారు**

**ఆలంపూర్ మేజర్ న్యూస్:** శక్తికి ప్రతిరూపమైన అమ్మవారి రూపాలు అనేకం. ఆదిశక్తిగా, పరాశక్తిగా, జగన్మాతగా, లోకేశ్వరిగా విభిన్న రూపాల్లో పూజలందుకునే ఆ తల్లి మహాశక్తి స్వరూపిణి. శక్తికి రూపమైన ఆ తల్లి కొలువైన పరమ పవిత్ర దివ్యధామాలు అష్టాదశ శక్తి పీఠాలు. మహామహిమాన్వితమైన ఆ శక్తిపీఠాల్లో ఒకటి మహబూబ్ నగర్ జిల్లాలోని ఆలంపూర్. జోగులాంబ ఇక్కడ కొలువైన అమ్మవారు భక్తులకు దర్శనిమస్తుంటారు. రాయలసీమ ముఖద్వారం కర్నూలుకు సమీపంలో, మహబూబ్ నగర్ జిల్లా శివారులో నెలవై ఉంది ఆలంపూర్ పట్టణం. ఆలయాల నగరంగా ప్రఖ్యాతి గాంచిన ఆలంపూర్ పట్టణసిగలో మణిముకటమై వెలసింది ఇక్కడి జోగులాంబ ఆలయం. పరమ పవిత్ర అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా, పావన తుంగభద్రా నది తీరాన, ఇక్కడ అమ్మవారు జోగులాంబగా వెలిసి భక్తులపై తన కరుణాకటాక్షాలను చూపుతున్నారు.

**స్థల పురాణం..** అష్టాదశ శక్తిపీఠాల ఆవిర్భావం వెనుక పరమశివునితో కూడాన పురాణగాథ ప్రాచుర్యమంలో ఉంది. శివుని భార్య సతీదేవి తండ్రి దక్షుడు చేపట్టిన యజ్ఞానికి వెళ్లి అవమానాల పాలై, అక్కడే ప్రాణత్యాగం చేస్తుంది. భార్య మీద ప్రేమతో ఆమె మృతదేహాన్ని భుజాన ధరించి లోకసంచారం చేస్తుంటాడు. అదే సమయంలో శివ వర ప్రసాదంతో మృత్యువును జయించానన్న అహంకారంతో తారకాసురుడు అనే రాక్షసుడు ముల్లోకాలను పట్టి పీడిస్తుంటాడు. శివవీర్య సముద్భవంతో జన్మించి, కన్యకల పాలచేత పెంచబడ్డ వాడివల్ల తప్ప మరెవరి చేతిలోనూ మరణం సంభవించదన్న వరం తారకాసురుడుది. ఇటు చూస్తే సతీ వియోగంతో శివుడు అనంత బాధలో ఉంటాడు. పార్వతీదేవిని శివుడు పెళ్లాడితే వారికి పుట్టబోయే కుమారస్వామి వల్లే, తారకాసురుడు చనిపోతాడని దేవతలకు తెలియడంతో వారు శివుడిని అందుకు ఒప్పిస్తారు. కానీ, మొదటి వివాహ బంధం నుంచి శివుడు విముక్తి కావాల్సి ఉంటుందని పరాశక్తి చెబుతుంది. దీంతో విష్ణుమూర్తి తన విష్ణు చక్రంతో సతీదేవి మృతదేహాన్ని ఖండిస్తాడు. మొత్తం పద్దెనిమి భాగాల్లో ఊర్ధ్వ దంతం పడిన చోటు ఆలంపూర్. ఇక్కడే అమ్మవారు జోగులాంబగా అవతరించారు.

**విశిష్టరూపం..** పరమపావనమైన ఆలంపూర్ క్షేత్రంలో జోగులాంబ అమ్మవారు పీఠాసన రూపంలో మహా తేజోవంతమై దర్శనమిస్తారు. కేశాలు గాలిలో తేలుతున్నట్లు ఉండి, వాటిలో బల్లి, తేలు, గబ్బిలం, కపాలం వంటివి కనిపిస్తాయి. ఎవరి ఇంట్లో అయినా జీవకళ తగ్గితే అక్కడ బల్లుల సంఖ్య పెరుగుతుందని, ఆ కళ మరింత క్షీణిస్తే అక్కడికి తేళ్లు చేరుతాయని, దీని సారాంశం. ఆ తర్వాతి దశ అక్కడికి గబ్బిలాలు చేరండం, ఆ జీవ కళ మరింత క్షీణిస్తే ఆ ఇంట్లో మరణం సంభవిస్తుందని చెప్పడానికి అమ్మవారి తలలో ఉన్న కపాలం ఓ ఉదాహరణ అని ఐతిహ్యం. ఇంట్లో జరిగే శుభాశుభాలకు అమ్మవారు ప్రతిరూపం అని, అందుకే జోగులాంబ అమ్మవారిని గృహచండిగా పేర్కొనడం అనాదిగా వస్తోంది. వాస్తుదోష నివారణలకు కూడా అమ్మవారిని మొక్కితే త్వరితగతిన ఫలితం లభిస్తుందని భక్తుల నమ్మకం.

**విశిష్ట నిర్మాణం..** అలంపూర్ జోగులాంబ ఆలయ దర్శనం, భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని మిగుల్చుతుంది. ఆలయ పురాతన నిర్మాణ శైలి భక్తులను కట్టిపడేస్తుంది. క్రీస్తు శకం 6వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని చాళుక్యరాజులు నిర్మించారు. అత్యద్భుతమైన గోపురాలు, వాటిపై ఉన్న శిల్పకళ, స్తంభాలు అప్పటి నిర్మాణశైలికి సజీవ సాక్ష్యంగా ఉన్నాయి. 14 వ శతాబ్ధంలో బహమనీ సుల్తాన్ ఈ ఆలయంపై దాడి చేసి ధ్వంసం చేశారు. అయితే, ఈ దాడిలో ఆలయం దెబ్బతిన్నా, జోగులాంబ అమ్మవారు, ఆమె శక్తి రూపాలైన చండీ, ముండీలను సమీపంలోని బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో దాచిపెట్టారు. అప్పటినుంచి 2005 వరకూ అమ్మవారు ఇదే ఆలయంలో కొలువై పూజలు అందుకున్నారు. 2005లో కొత్త ఆలయాన్ని నిర్మించి అమ్మవారని పునప్రతిష్ఠించారు.

**ప్రత్యేక పూజలు..** శక్తి రూపమైన అమ్మవారు కొలువైన ఈ క్షేత్రంలో పూజలు, అభిషేకాలతో నిత్యం ఆధ్యాత్మికం సంరంభం కనిపిస్తుంది. రోజూవారీ పూజలతో పాటు, ఆ తల్లికి ప్రీతికరమైన మంగళ, శుక్రవారాల్లో ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయి. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ప్రసిద్ధమైన ఇక్కడి అమ్మవారిని దర్శించుకునేందుకు నిత్యం వందల సంఖయ్లో భక్తులు వస్తుంటారు. సంతాన సమస్యలు, అనారోగ్యసమస్యలు ఉన్నవారి పాలిట జోగులాంబ అపాద్భాంధవ పాత్ర పోషిస్తుంది.

**విశేషరోజులు..** ఆలంపూర్ క్షేత్రంలో కార్తీకమాసం పూజలు, శివరాత్రి పర్వదినాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తారు. కార్తీకమాసంలో జోగుళాంబ అమ్మవారిని విశేష పూజలో పాల్గొనేందుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఇక్కడ జరిగే నవ వర్ణార్చన, కన్య పూజల కోసం మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంటారు. కార్తీక మాసంలో జరిగే ప్రత్యేక ఉత్సవాల కోసం దేవాలయాన్ని కన్నుల పండుగగా విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. ఈ మాసంలో విఐపిల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అలాగే శివరాత్రి పర్వదినాన బాలవూబహ్మేశ్వరుని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. శివరాత్రి పర్వదినం రోజు ఇక్కడ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసేందుకు తెలంగాణ, రాయలసీమకు చెందిన ప్రజలు ఎంతో ఆసక్తి కనబరుస్తారు.



బ్రహ్మచారిణి' యనగా తపమాచరించు తల్లి. బ్రహ్మమునందు చరించునది. కుడి చేతియందు జపమాలను, ఎడమచేతియందు కమండలువును ధరించును. పరమేశ్వరుని పతిగా బడయుటకు తీవ్రమైన తపమొనర్చి ఉమ యని ప్రసిద్ధి వహించెను. ఈ దేవి స్వరూపము జ్యోతిర్మయము. మిక్కిలి శుభంకరము. భక్తులకును, సిద్ధులకును అనంత ఫలప్రథము. బ్రహ్మచారిణీ దేవి కృపవలన ఉపాసకులకు నిశ్చలమగు దీక్ష, సర్వత్ర సిద్ధి, విజయము ప్రాప్తించును.



ఈ తల్లి తన శిరమున దాల్చిన అర్ధచంద్రుడు ఘంటాకృతిలో ఉండుటచే ఈమెకు 'చంద్రఘంట' యను పేరు స్థిరపడెను. ఈమె శరీరము బంగారు కాంతి మయము. ఈమె తన పది చేతులలో ఖడ్గము మొదలగు శస్త్రములను, బాణము మున్నగు అస్త్రములను ధరించియుండును. ఈమె సింహ వాహన. ఈమె సర్వదా సన్నాహయై యుద్ధముద్రలో నుండును. ఈమె గంటనుండి వెలువడు భయంకరధ్వనులను విన్నంతనే క్రూరులై దైత్య దానవ రాక్షసులు ఎల్లప్పుడు గడగడలాడుచుందురు. కాని భక్తులకును, ఉపాసకులకును ఈమె మిక్కిలి సౌమ్యముగను, ప్రశాంతముగను కన్పట్టుచుండును. ఈ దేవి ఆరాధన సద్యఃఫలదాయకము. భక్తుల కష్టములను ఈమె అతి శీఘ్రముగా నివారించుచుండును. ఈ సింహవాహనను ఉపాసించువారు సింహ సదృశులై పరాక్రమశాలురుగా నిర్భయులుగా ఉందురు. ఏవిధమైన భయములును వారిని బాధింపజాలవు.



దరహాసము చేయుచు (అవలీలగా) బ్రహ్మాండమును సృజించునది గావున ఈ దేవి 'కూష్మాండ' అను పేరుతో విఖ్యాత యయ్యెను. ఈమె సూర్య మండలాంత ర్వర్తిని. ఈమె తేజస్సు నిరుపమానము. ఈమె యొక్క తేజోమండల ప్రభావముననే దశదిశలు వెలుగొందుచున్నవి. బ్రహ్మాండము లోని సకల వస్తువులలో, ప్రాణులలో గల తేజస్సు ఈమె ఛాయయే. 'అష్టభుజాదేవి' అని కూడా అనబడు ఈమె ఎనిమిది భుజములతో విరాజిల్లిచుండును. ఏడు చేతులలో వరుసగా కమండలువు, ధనుస్సు, బాణము, కమలము, అమృతకలశము, చక్రము, గద - అనునవి తేజరిల్లుచుండును. ఎనిమిదవ చేతితో సర్వసిద్ధులను, నిధులను ప్రసాదించు జపమాల యుండును. ఈమెయు సింహవాహనయే. భక్తులు ఈ దేవిని చక్కగా ఉపాసించుటచే పరితృప్తయై ఈమె వారి రోగములను, శోకములను రూపుమాపును. ఈమె భక్తులకు ఆయుర్యశోబలములు, ఆరోగ్యభాగ్యములు వృద్ధిచెందును. కొద్దిపాటి భక్తిసేవలకును ఈదేవి ప్రసన్నురాలగును.



కార్తికేయుడు, శక్తిధరుడు అని ప్రసిద్ధుడైన స్కందుని తల్లి యైన దుర్గాదేవిని 'స్కందమాత'పేరున నవరాత్రులలో 5వ రోజున ఆరాధింతురు. ఈమె చతుర్భుజ. షణ్ముఖుడైన బాలస్కందుని ఈమెయొడిలో ఒక కుడిచేత పట్టుకొనియుండును. మరియొక కుడిచేత పద్మము ధరించియుండును. ఎడమవైపున ఒకచేత అభయముద్ర, మరొకచేత కమలము ధరించి, 'పద్మాసన' యనబడు ఈమెయు సింహవాహనయే. స్కందమాతను ఉపాసించుటవలన భక్తుల కోరికలన్నియు నెఱవేఱును. ఈ మర్త్యలోకమునందే వారు పరమ శాంతిని, సుఖములను అనుభవించుదురు. స్కందమాతకొనర్చిన పూజలు బాల స్కందునకు చెందును. ఈ దేవి సూర్య మండల-అధిష్ఠాత్రి యగుటవలన ఈమెను ఉపాసించువారు దివ్య తేజస్సుతో, స్వచ్ఛకాంతులతో వర్ధిల్లుదురు.



కాత్యాయనీ మాత" బాద్రపదబహుళ చతుర్దశి (ఉత్తరభారత పంచాంగ సంప్రదాయము ననుసరించి ఆశ్వయుజ కృష్ణ చతుర్దశి) నాడు, బ్రహ్మ విష్ణు మహేశ్వరుల తేజస్సుతో కాత్యాయన మహర్షి యింట పుత్రికగా అవతరించింది. ఈమె ఆశ్వయుజ శుక్ల సప్తమి, అష్టమి, నవమి తిథుల యందు కాత్యాయన మహర్షి పూజలందుకొని విజయదశమినాడు మహిషాసురుని వధించెను. కాత్యాయనీ దేవి అమోఘ ఫలదాయిని. కృష్ణ భగవానుని పడయుటకు గోకులములోని గోపికలందఱును యమునాతీరమున ఈమెను పూజించిరి. ఈమె స్వరూపము దివ్యము, భవ్యము. బంగారు వర్ణము గలది. నాలుగు భుజములతో విరాజిల్లుచుండును. ఈమె కుడిచేతిలో ఒకటి అభయ ముద్రను, మఱియొకటి వరముద్రను కలిగియుండును. ఎడమచేతిలో ఒకదానియందు ఖడ్గము, వేఱొకదాని యందు పద్మము శోభిల్లుచుండును. ఈమెయు సింహవాహన. ఈ దేవిని భక్తితో సేవించినవారికి ధర్మార్థకామమోక్షములనెడి చతుర్విధ పురుషార్థముల ఫలములు లభించును. రోగములు, శోకములు, సంతాపములు, భయములు దూరమగును. జన్మజన్మాంతర పాపములు నశించును.



కాళరాత్రి" శరీరవర్ణము గాఢాంధకారము వలె నల్లనిది. తలపై కేశములు చెల్లాచెదురై యుండును. మెడలోని హారము విద్యుత్కాంతులను విరజిమ్ముచుండును. ఈమె త్రినేత్రములు బ్రహ్మాండములవలె గుండ్రనివి. ఈమె నాశికా శ్వాస ప్రశ్వాసలు భయంకరములైన అగ్నిజ్వాలలను వెడలగ్రక్కుచుండును. ఈమె వాహనము గార్దభము. ఈమె తన ఒక కుడిచేతి వరముద్ర ద్వారా అందఱికిని వరములను ప్రసాదించుచుండును. మఱియొక కుడిచేయి అభయ ముద్రను కలిగియుండును. ఒక ఎడమచేతిలో ఇనపముండ్ల ఆయుధము, మఱొక ఎడమచేతిలో ఖడ్గము ధరించియుండును.



సతీదేవి యోగాగ్నిలో తనువును త్యజించి, పిదప పర్వతరాజైన హిమవంతుని యింట పుత్రికయై అవతరించినందున ఆమెకు శైలపుత్రి అను నామ ము. వృషభవాహనారూఢయైన ఈ మాతకు కుడిచే తిలో త్రిశూలము, ఎడమచేతిలో కమలము విరాజి ల్లుచుండును. తలపై చంద్రవంకను ధరించియుం డును. పార్వతి, హైమవతి అనునవియు ఆమె పేర్లే. శైల పుత్రి మహిమలు, శక్తులు అనంతములు. వాంఛితములను ప్రసాదించు తల్లి.



అష్టవర్షా భవేద్గౌరీ – "మహాగౌరి" అష్టవర్ష ప్రాయము గలది. ఈమె గౌర వర్ణ శోభలు మల్లెపూవులను, శంఖమును, చంద్రుని తలపింపజేయును. ఈమె ధరించు వస్త్రములును, ఆభరణములును ధవళ కాంతు లను వెదజల్లుచుండును. ఈమె చతుర్భుజ, వృషభవాహన. తన కుడిచేతులలో ఒకదానియందు అభయముద్రను, మఱియొకదానియందు త్రిశూలమును వహించియుండును. అట్లే ఎడమచేతులలో ఒకదానియందు డమరుకమును, వేఱొకదానియందు వరముద్రను కలిగియుండును. ఈమె దర్శనము ప్రశాంతము.



సర్వవిధ సిద్ధులను ప్రసాదించు తల్లిగనుక సిద్ధిదాత్రి. పరమేశ్వరుడు సర్వ సిద్ధులను దేవి కృపవలనే పొందెనని దేవీపురాణమున పేర్కొనబడింది. ఈమె పరమశివునిపై దయదలచి, ఆయన శరీరమున అర్ధభాగమై నిలచెను. సిద్ధిధాత్రీదేవి చతుర్భుజ, సింహవాహన. ఈమె కమలముపై ఆసీనురాలై యుండును. ఈమె కుడివైపున ఒకచేతిలో చక్రమును, మఱొకచేతిలో గదను ధరించును. ఎడమవైపున ఒక కరమున శంఖమును, మఱియొక హస్తమున కమలమును దాల్చును. నిష్ఠతో ఈమెను ఆరాధించువారికి సకలసిద్ధులును కరతలామలకము. ఈమె కృపచే భక్తులయొక్క, సాధకులయొక్క లౌకిక, పారమార్థిక మనోరథములన్నియును సఫలములగును. సిద్ధిదాత్రి మాత కృపకు పాత్రుడైన భక్తునకు కోరికలెవ్వియును మిగిలియుండవు. అట్టివానికి భగవతీదేవి చరణ సన్నిధియే సర్వస్వమగును. భగవతీమాత యొక్క స్మరణ ధ్యాన పూజాదికముల ప్రభావము వలన ఈ సంసారము నిస్సారమని బోధ పడును. తన్మహత్వమున నిజమైన, పరమానందదాయకమైన అమృతపదము ప్రాప్తించును.

## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును అందుకున్న కాకతీయ పాఠశాల ఉపాధ్యాయులు



**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును ఐజ కాకతీయ పాఠశాల ఉపాధ్యాయులు అందుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు టి రవికుమార్, ఆర్ సురేష్, అనసూయలు మాట్లాడుతూ ఈరోజు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అనుకోవడం చాలా ఆనందకరంగా ఉందని విద్యార్థులకు మంచి విద్యను అందించడానికి మాకు ఈ అవార్డు ప్రోత్సాహకహారంగా ఉంటుందనీ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకోవడం అనేది ఇంకా ఆనందకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రవికుమార్ తో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఏదుల మండల తపస్ అధ్యక్షుడిగా విజయకుమార్ రెడ్డి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** ఏదుల మండల తపస్ అధ్యక్షుడిగా విజయకుమార్ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగా వినయ్ కుమార్‌ను ప్రాథమిక సభ్యులు ఏకగ్రీవంగా వెన్నుకున్నార తపస్ జిల్లా అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నియామకం జరిగిందని తెలిపారు

## వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని శవం లభ్యం



**లింగాల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల సమీపంలో ధారారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మార్గంలోని ఓ వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని వ్యక్తి శవం ఆదివారం లభ్యం కావడంతో తీవ్ర కలకలం రేపింది. సంఘటన జరిగిన పరిసర ప్రాంతాలలో గొర్రెల కాపరులు గొర్రెలను మేపుతుండగా వ్యవసాయ పొలం గెట్టు గడ్డిలో మృతదేహం ఉన్నట్లు గమనించి గ్రామస్తులకు తెలియజేశారు. మృతుడి వయస్సు 30-35 మధ్య ఉండగా ఒంటిపై నిలపు రంగు ప్యాంటు, గళ్ల షర్టు, కుడి చేతిలో సెల్ఫోన్ కల్గి ఉన్నది. సమాచారం తెలుసుకున్న ఎస్సై జగన్మోహన్ సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని అచ్చంపేట మార్చురీకి తరలించారు. శవం ముఖం గుర్తుపట్టకుండా ఉండ డంతో రెండు మూడురోజుల కిందట జరిగినట్లు తెలస్తుంది. దింతో సెల్ఫోన్ ఆధారంగా మృతుడి వివరాలు తెలుసుకొవడానికి పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.

## భగత్ సింగ్ నగర్ కాలనీలో స్థానిక సమస్యలు - పట్టించుకోని అధికారులు





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భగత్ సింగ్ నగర్ కాలనీ లో ప్రజల ఇండ్ల మధ్య న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రక్కన ఉన్న ఖాళీ ప్లేస్ గడ్డి పొదలు ఎక్కువగా తొలగించాలని గత నేల క్రిందట ఎమ్మెల్యే మెగా రెడ్డికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు వెంటనే సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని ఐద్వా మహిళ సంగం తెలిపింది ఇచ్చిన వాగ్దానం ఆచరణలో లేదని అన్నారు ఐద్వా నాయకులు కాలనీవాసులతో కలిసి వినతి పత్రం %మీూా% మెగా రెడ్డికి ఇవ్వడం జరిగిందని వినతి పత్రంలో ముఖ్యంగా పాములు, తేళ్లు ఇతర ప్రమాదకర కీటకాలు సంచరించడం వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారని కాలనీవాసుల వార్డ్ కౌన్సిలర్ కి కాలనీ సమస్యల గురించి పలుమార్లు మొర పెట్టుకున్న ఫలితం లేదని. %మీూా%కి కాలనీ వాసులు మొరపెట్టుకున్నారు .పరిసరాలు శుభ్రం పరీక్ష కార్యక్రమాలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఈ సమస్యల పరిష్కరం చూపాలేకపోతే, ఐద్వా ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఆందోళనల కార్యక్రమాలు చేపడతామని ఐద్వా నాయకులు హెచ్చరించారు.

## కోటకొండ గ్రామంలో మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ లబ్ధిదారుల బండ్ల పంపిణీ కార్యక్రమం

**నారాయణపేట మేజర్‌న్యూస్:** మండలం కోటకొండ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి రాములు . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ల లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లా బాండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల సంఘటితం కోసమే.. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు

### - జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ గంజి ఆంజనేయులు



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** ముదిరాజ్‌లసంఘటితం కోసమే.. మండలాల్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ గంజి ఆంజనేయులు అన్నారు. ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలో రాజాపూర్ మండలమత్స్య పారిశ్రామిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా చైర్మన్ గంజి ఆంజనేయులు ముఖ్య అతిధిగా హాజరయ్యారై మాట్లాడారు. బాలానగర్, జడ్చర్ల, మిడ్జిల్, నావాబ్ పేట సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్న ఆత్మీయ సమ్మేళనంలో చెరువుల పరిరక్షణ, చేపల చెరువులపై జరుగుతున్న దాడులను ఖం డించారు. ముదిరాజ్‌ల సంఘటితం కోసం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు అన్నారు. ప్రతి మండలంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ముదిరాజ్ కులస్తుల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ముదిరాజ్ కులస్తులు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిలో దూసుకెళ్తున్న నర్వ మండలం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రం సమీపంలోని జాంద్రగుట్ట దగ్గర జూనియర్ కాలేజ్ మరియు క్రీడ మైదానం స్థల విస్తీర్ణ లెవలింగ్ పనులు శ ర వే గ ం గా జరుగుతున్నాయి. జాంద్రగుట్ట దగ్గర 5 ఎకరాల గ్ 25 గుంటలు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులు ఇటి వల్ల ఎంపిక చేశారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం మట్టి పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. మక్తల్ నియోజకవర్గంలో గడిచిన 10 నెలలలో నర్వ మండలం అభివృద్ధిలో దూసుకెళ్తుందని, ఇట్టి లెవలింగ్ పనులు ఇప్పటివరకు 60% పూర్తి అయ్యాయని తెలిపారు. త్వరలో ఎస్టిమేషన్ వచ్చిన తర్వాత జూనియర్ కాలేజ్ బిల్డింగ్ పనులను చేపడతామని, రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు చేపట్టి నర్వ మండలాన్ని శస్యశ్యామలంగా మారుస్తామని మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, మండల నాయకులు తెలిపారు.

## పిఎసిఎస్ కార్యాలయంలో మహాజన సభ కార్యక్రమం

### బిపిఎసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్



**చారకొండ మేజర్‌న్యూస్:** దీర్ఘాలికా రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లిస్తే తిరిగి రైతులకు కొత్త రుణాలు ఇచ్చే అవకాశం ఉందని పిఏసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో పిఏసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ ఆధ్వర్యంలో మహాజన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి సింగల్ విండో డైరెక్టర్లు రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ జిల్లా గురువయ్య గౌడ్ మాట్లాడుతూ సొసైటీలో మొత్తం 656 మందికి గాను 293 మంది రైతులకు ఒక కోటి 75 లక్షల 48 వేల 275 రూపాయలు రుణమాఫీ అయ్యాయని తెలిపారు. రెండు లక్షలకు పైగా ఉన్న అదేవిధంగా ఆధార్ కార్డులు లేని రైతులు 293 మంది ఉన్నారని ప్రభుత్వం రుణాలు మంజూరు చేయగానే వారికి రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ఫర్టిలైజర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి ,డైరెక్టర్లు జగన్మోహన్ ,కొండలయ్య గౌడ్, రాజయ్య, సత్యం ,రమేష్, పిఏసిఎస్ సీఈవో వెంకటయ్య కార్యాల సిబ్బంది భీమయ్య గౌడ్, రైతులు సిహెచ్ శ్రీనివాసులు, ఆరేళ్ల పర్వతాలు తదితరులు ఉన్నారు.

## కేజీబీవీకి స్పెషల్ ఆఫీసర్ గా ఎంపికైన అభ్యర్థులకు నేడు కలెక్టరేట్ లో కౌన్సిలింగ్

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా లోని కేజీబీవీ లలో ఖాళీగా ఉన్న స్పెషల్ ఆఫీసర్, సిఆర్టి, పిజిసి ఆర్టీ, పిఈటి ఖాళీల ను భర్తీ చేయుటకు గత సంవత్సరం జులై, 2023లో నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులతో భర్తీ చేయుటకు ప్రతిపాదించనైనదనీ జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి క్రమంలో 1:3 సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి అయ్యి, 1:1 అభ్యర్థుల యొక్క జాబితా డీఈవో కార్యాలయం యొక్క నోటీస్ బోర్డు మరియు %నవశీఖుతీఖుఋఅజూవ్. ఔవవఎశ్రీఎ. ఞశీఎ% యందు పొందుపరచబడినది.. ఈ విధంగా 1:1 లో ఎంపిక కాబడిన అభ్యర్థులు తేది నేడు ఉదయం 10 గంటలకు నారాయణపేట కలెక్టర్ కార్యాలయము యందు జరుగు కౌన్సిలింగ్ నకు వారి యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో తప్పనిసరిగా హాజరు కాగలరనీ తెలిపారు.

## కర్ణాటక మంత్రికి వినతి పత్రం అందజేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కన్నడ మీడియంలో చదివిన విద్యార్థులకు సరిహద్దు కర్ణాటక లో పై చదువుల కోసం వెళ్ళిన హాస్టల్లో ప్రవేశం కల్పించాలని కోరుతూ ఆదివారం మండల గుడినాడ కన్నడ సంఘం సభ్యులు కర్ణాటక చిన్ననీటి పారుదల, శాస్త్ర సాంకేతిక మంత్రి ఎన్ఎస్. బోసురాజు ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణలో విద్యార్థులకు జారీ చేసిన కుల మరియు ఆదాయ ధృవీకరణ పత్రాలను కర్ణాటక ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అవకాశం కల్పించాలని కన్నడ సంఘం సభ్యులు కోరారు. ఆనంతరం మంత్రి అందుకు సానుకూలంగా స్పందించిన్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామలింగప్ప, అధ్యక్షులు నిజాముద్దీన్, ప్రధాన కార్యదర్శి నాగభూషణం పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్లో సీటు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ విద్యార్థి హెూంగార్డ్ నరసింహ కుమారుడు పిరాగూర్ కు జాతీయస్థాయి విద్యా అవకాశం రావడం జరిగింది. సైనిక్ స్కూల్లో ఆల్ ఇండియా17993 ర్యాంక్ 222 మార్కులతో మణిపూర్ రాష్ట్రం ఇంఫాల్లో సీటు సాధించడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జె,రాముడు బృందం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బుచ్చన్న, ఎల్ల స్వామి, కురుమూర్తి, బిసన్న, మల్లికార్జున్, హెూంగార్డ్ కురుమయ్య, రాజశేఖర్ సుమన్ యాదవ్, నరేష్, ఆంజనేయులు, సురేష్, కాలనీవాసులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలు సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం, సుభాష్ రోడ్డు లోని హనుమాన్ ఆలయం వద్ద ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, మతకలహాల గొడవలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, పిసి హన్మంతు, హెచ్.జి శ్రీనువాసులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## లింగబలిజ సంఘం మండల అధ్యక్షులుగా ప్రవీణ్ కుమార్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల లింగ బలిజ సంఘం నూతన అధ్యక్షులుగా లింగల్ చే డ్ గ్రామానికి చెందిన బలిజ ప్రవీణ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన లింగ బలిజ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ, మండలంలో ఉన్న లింగ బలిజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. లింగ బలిజ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. అదేవిధంగా గౌరవాధ్యక్షులుగా శివకుమార్ ప్రధాన కార్యదర్శిగా శేఖర్ కోశాధికారిగా సంతోష్ కుమార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లా లింగ బలిజ సంఘం నాయకులకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు.

## నియామక పత్రాలు అందజేసిన బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సేలేటి వెంకటేష్ ముదిరాజ్



**మక్తల్ మేజర్ న్యూస్** మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, ఆదేశాల మేరకు బీసీ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు సేలేటి వెంకటేష్ ఆధ్వర్యంలో మండల కమిటీలు వేయడం జరిగింది.మాగనూరు మండల అధ్యక్షుడిగా హెూటల్ అంజప్ప, కృష్ణ మండల అధ్యక్షుడిగా మేకలి బీమప్పకు నియామక పత్రాలను వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ సేన జిల్లా అధ్యక్షులు సేలేటి వెంకటేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక బీసీ జనాభా కలిగిన రాజ్యాధికారం మాత్రం అగ్రవర్ణ కులాలకు దక్కుతుందని ఇప్పటికైనా బీసీలు మేలుకోకపోతే మన బ్రతుకులు మారే పరిస్థితులు లేవని మనమందరం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సభ్యులు అందరూ ఏకమై రాజ్యాధికారం కోసం పాటుపడాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా బీసీలు పోటీ చేయాలని.మండల అధ్యక్షులు గ్రామాలలో కమిటీలు వేసి బీసీలను చైతన్య పరచాలని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి బీమా శంకర్, నర్సిములు పాల్గొన్నారు

## బీసీలను చైతన్య పరచాలి : బీసీ సేన జిల్లా అధ్యక్షులు వెంకటేష్



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాబోయే రోజుల్లో బీసీలు రాజకీయంగా రాణించేలా బీసీలను చైతన్యపరచాలన్ని బీసీ సేన జిల్లా అధ్యక్షులు సేలేటి వెంకటేష్ అన్నారు. బీసీ సేన జాతీయ అధ్యక్షులు కృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బీసీ సేన మండల కమిటీలు ఎన్నుకున్నారు. ఆనంతరం కున్సి గ్రామానికి చెందిన ఎం.భీమ్‌ను మండల అధ్యక్షులుగా ఎన్నుకున్ని ఆయనకు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బీసీలు అందరు కలిసికట్టుగా ఐక్యమత్యం తో ఉండాలన్నారు. రాష్ట్రంలో అత్యధిక బీసీ జనాభా కలిగిన ,రాజ్యాధికారం మాత్రం అగ్ర వర్ణ కులాలకు దక్కుతుంది కాబట్టి బీసీలు మేలుకోవాలన్నారు. మండల స్థాయిలో ఆయా గ్రామాలలో ఉన్న బీసిలను చైతన్య పరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగారి మంగమ్మకు నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** కోయిలకొండ మండల మాజీ ఎంపీపీ మహేందర్ గౌడ్ సతీమణి యాదగారి మంగమ్మ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల ఆమె ఆత్మ శాంతి కలగాలని కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. మాజీ ఎంపీపీ మహేందర్ గౌడ్ కు పలువురు నాయకులు ఓదార్చి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరుణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, పి. శేఖర్, వై రాజు గౌడ్ ,వై శేఖర్, సూరి, వై వెంకట్ రాములు, భరత్ గౌడ్, యాదవ్ చారి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చలో హైదరాబాద్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ నాన్ పర్మినెంట్ కార్మికులు ఉద్యోగులకు భద్రత కల్పించి, కనీస వేతన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు చలో హైదరాబాద్ అంజయ్య భవన్ ముట్టడి నిర్వహిస్తున్నట్టు సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ తెలిపారు. సిఐటియు మహబూబ్నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జడ్చర్లలో సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ నెలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహించామని, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు, నాన్ పెర్మనెంట్ ప్రభుత్వ శాఖల్లోని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ యూనివర్సిటీ, నాన్ టీచింగ్, మున్సిపల్, గ్రామపంచాయతీ తదితర స్థానిక సంస్థల్లో విద్యా ,వైద్య, ఆరోగ్య రంగం ,విద్యుత్తు, ఆర్టీసీ తదిత రంగాల కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ ఐదు నుండి రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా సర్వేలు నిర్వహించగా కార్మికులకు కనీస వేతనాలు, సెలవులు కనీస వసతులు ఎలాంటి భద్రతలేని కార్మికులుగా పనిచేస్తున్నారని, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు అతి తక్కువ జీతాలతో ఎలాంటి సౌకర్యాలు లేని అభద్రత భావంతో పనిచేస్తున్నారని, జీతాలు కూడా నెల మొదటి వారంలో కాకుండా వారి ఇష్టానుసారంగా నెల చివరి వరకూ చెల్లిస్తున్నారని ,కనీస వేతనాలు ఎక్కడ అమలు కావడం లేదని, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ పెన్షన్ ఎలాంటి సౌకర్యాలకు నోచుకోవడం లేదని, కేంద్ర బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడ్లను అమలు పరచడానికి ప్రయత్నిస్తుందని, ఎనిమిది గంటల పనిని 12, 14 గంటలకు పెంచబోతుందని, కార్మికులకు కనీస వసతులు సౌకర్యాలు కల్పించకుండా పర్మినెంట్ కార్మికులు చేసే పనిని నాన్ పెర్మనెంట్ కింద కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ డైలీ వేజెస్ అప్రెంటిస్, పీక్స్ టర్మ్, లాంగ్ ట్రైనింగ్ తదితరుల పేర్లతో కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, కనీస వేతనాలు రూ.26వేలు అమలు పరచాలని , పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ 30వ తేదీన చలో అంజయ్య భవన్ హైదరాబాదుకు అన్ని రంగాల కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇందులో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర నరసింహులు, ఆకుల వెంకటేష్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు సత్తయ్య, కృష్ణ ,సాగర్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దలను గౌరవించిన దేశమైన సమాజమైన ఉన్నతంగా ఉంటాయి : శంకర్ గౌడ్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో దళిత వాడలో మాజీ ఎంపీటీసీ వెంకటయ్య నాయుడు సొంత డబ్బులతో నిర్మించిన రచ్చకట్ట ప్రారంభానికి సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వృద్ధుల వారోత్సవంలో బాగంగా దళిత వాడలోని వృద్ధులను శాల్వలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ జీవితం లో కష్టపడి మనందరిని పెంచి పెద్దగా చేసిన పెద్దలను చివరి దశలో వారిని బాగా చూసుకోవాల్సిన భాద్యత మనపై ఉంది అన్నారు.పెద్దలను గౌరవించిన దేశం అయిన సమాజమైన ఉనతంగా ఉంటుండన్నారు.మన ఊరిలోని వృద్ధులను గౌరవిద్దాం.అవసరం అయితే వారికి సేవ చేద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటయ్య నాయుడు, మాజి సర్పంచ్ బజారయ్య, కురుమూర్తి, సుధాకర్,బోయ శ్రీను, బుచ్చన్న నాయుడు, కుర్మన్న, గోవిందు, స్వామి, విష్ణు, రంజిత్, నాగరాజు, బొమ్మాయి రామన్న, నాగన్న, డా. ఆది నారాయణ,రాములు, చిన్న కూర్మన్న, బిసన్న,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు

## ప్రజలు సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి..ఏఎస్ఐ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం, సుభాష్ రోడ్డు లోని హనుమాన్ ఆలయం వద్ద ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, మతకలహాల గొడవలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల ు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, పిసి హన్మంతు, హెచ్.జి శ్రీనువాసులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో రాణిస్తే శారీరక దారుఢ్యము పెరుగుతుంది : యంఈఓ అనిల్ గౌడ్



**మక్తల్ మేజర్‌న్యూస్:** నూతనంగా మండల విద్యాధికారిగా అనిల్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డ్రైగన్ శోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వారు నిర్వహించినటువంటి సన్మాన కార్యక్రమంలో పాల్గొని కరాటే విద్యార్థిని విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ ఉదయాన్నే తెల్లవారుజామున లేచి ఇలాంటి శిక్షణను తీసుకుంటూ విద్యలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని. ముఖ్యంగా బాలికలు అమ్మాయిలు ఈ కరాటే నేర్చుకోవడం చాలా మంచిది అన్నారు మీరు రాబోవు రోజులలో ఏదో ఒక విద్యలో స్థిరపడి,విద్య ఒకటే కాకుండా క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అదేవిధంగా మొన్న జరిగినటువంటి బాక్సింగ్ కాంపిటీషన్లో నిఖత్ జరీనా ఏ విధంగా అయితే బాక్సింగ్లో రాణించిందో మీరు కూడా రాణిస్తే మీ అందరికీ కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.సమాజంలో పేరు ప్రాఖ్యాతలు పొందుతారని కరాటేలో రాణిస్తే శారీరక దారుఢ్యము పెరుగుతుందని అన్నారు. మీకు ఇష్టం వచ్చిన విద్యలో స్థిరపడితే మీ అమ్మానాన్నలకు మీకు విద్యను నేర్పిన గురువులకు అందరికీ కూడా మంచి పేరు వస్తుందని విద్యార్థులందరూ కూడా విద్యలలో రాణించాలి, ఆట,పాటలలో రాణించాలి. ఇలాంటి సాహసమైనా కరాటే విద్యలో కూడా రాణిస్తే మీ అందరికీ కూడా బంగారు భవిష్యత్తు ఉంటుందని అనిల్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామ్నర్ అమ్రేష్, కరాటే వైస్ ప్రెసిడెంట్ కె .అంజన్ ప్రసాద్ ,మెంట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం, ఆంజనేయులు,బ్లాక్ బెల్ట్స్ ధరణి, ధనుష్, నిహాల్ తదితరులు పాల్గొన్నారు

## ఐజలో పేరుకుపోయిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయకపోతే ఆందోళన నిర్వహిస్తాం

### - అఖిలపక్ష కమిటీ హెచ్చరిక



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఆదివారం న అఖిలపక్ష కమిటీ వారు మాట్లాడుతూ ఐజలో ప్రజాసమస్యలు పేర్కపోయాయని వాటిని అతి త్వరలో పూర్తి చేయాలని లేని పక్షంలో అఖిల పక్ష కమిటి ప్రజా సమస్యలపై పులికల్ రోడ్డు పోలోనివాగు వంతెన నిర్మాణం. క్రొత్త బస్టాండ్ పరిశుభ్రత మరియు అభివృద్ధి. ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని దుర్గానగర్, భరత్ నగర్ లో గల ప్రాథమిక పాఠశాలల టాయిలెట్%ఢ%అదనపు తరగతి గదులు నిర్మించాలని ఇదివరకే అధికారుల దృష్టికి తీసుకు పోయినా స్పందించడం లేదు. కాబట్టి వీటన్నిటి సాధనకై పోరాట ప్రణాళికలు సిద్ధం చేసింది అతి త్వరలో పెద్ద ఎత్తున ప్రజా సమేకరణతో ఉద్యమం చేస్తామని ప్రభుత్వం ప్రజాప్రతినిధులను ప్రజాచెత్రంలో నిలదీస్తామని హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో చాకలి ఆంజనేయులు, దండోరా ఆంజనేయులు, నాగర దొడ్డి వెంకట రాములు, ఠాగూర్ కృష్ణ, రాఘవేందర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, పులికల్ ప్రభాకర్, డాక్టర్ తాహెర్, కురువ వీరేష్, మొరుగు వీరేష్, గాజుల వెంకటేష్, పోలీస్ శేసిరెడ్డి, పోలీస్ శరణప్ప, అశ్వ మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడు డైల్ యువర్ డియం కార్యక్రమం

**నారాయణపేట మేజర్ న్యూస్:** నారాయణపేట పట్టణ, కోస్గి పరిసర ప్రాంతాల ప్రజలకు నేడు ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు డైల్ యువర్ డియం కార్యక్రమము నిర్వహించబడునని పేట డిపో మేనేజర్ లావణ్య ప్రకటనలో తెలిపారు. కావున ఈ అవకాశమును ప్రయాణికులు 7382826293 నంబర్‌కు ఫోన్ చేసి తగు సమస్యలు సలహాలు మరియు సూచనలను తెలియజేయలన్నారు.

## రోడ్డు కోసం దీక్షలో కూర్చుంటా..

### - కార్యకర్తలకు అండగా ఉంటా - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల మేజర్ న్యూస్ :**30 రోజుల్లోగా రోడ్డు పనులు పూర్తి చేయకపోతే తమ పార్టీ సీనియర్ నాయకుడు బాద్మి శివకుమార్ తో కలిసి దీక్షలో కూర్చుంటానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. స్థానిక చంద్ర గార్డెన్లో నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో భాగంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ జడ్చర్ల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి సిగ్నల్ గడ్డ వరకు ఉన్న రోడ్డు నేషనల్ హైవే పరిధిలో ఉందన్నారు. దానిని త్వరగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అధికారులను కోరడం జరిగిందన్నారు. 30 రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేయకుంటే మాజీ సంగీత నాటక అకాడమీ చైర్మన్ బాద్మీ కుమార్ తో కలిసి నవంబర్ 14 న దీక్ష చేస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి.. జడ్చర్ల కేంద్రంలోని కావేరమ్మపేట 1వ వార్డు కౌన్సిలర్ ఫెహ మీనా నాజ్, బిఆర్ఎస్ నేత షేక్ బాబాతో పాటు 300 కార్యకర్తలు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఎవరిని తీసుకోనని నేను చెప్పడం జరిగిందన్నారు. కానీ ఇతర పార్టీలలో ఉండి అక్రమాలకు పాల్పడకుండా మంచి గుణం కలిగిన వారిని ఎప్పుడైనా సరే చేర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే సెక్యులర్ పార్టీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే కార్యకర్తలు నీతి నిజాయితీకి మారుపేరని కొనియాడారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని,పార్టీ అధికారం లేనప్పుడు కష్టపడి పని చేసిన వారందరికీ నా మద్దతు ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.

## విత్తన చేప పిల్లల ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఫిషరీస్ టెక్నీకల్ కమిటీ



**నారాయణపేట మేజర్‌న్యూస్:** జిల్లాలోని కుంటలు, చెరువులు మరియు రిజర్వాయర్స్‌లో ప్రభుత్వం అందించే చేప పిల్లలకు ఇద్దరు టెండర్స్ వేయడం జరిగింది. అందులో భాగంగా ఇద్దరి ఫిష్ సీడ్ పాండ్స్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎ కాంత్ కుమార్, జిల్లా మాత్స్య శాఖ అధికారి వెంకయ్య, జిల్లా వెటర్నరీ అధికారి ఈశ్వర్ రెడ్డి ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ బోల్తా - ఇద్దరు రైతుల మృతి

### - విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** వ్యవసాయ పొలాల వద్ద ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు కావాల్సిన విద్యుత్ స్తంభాలను ట్రాక్టర్ పై తీసుకువెళ్తుండగా ట్రాలీ బోల్తాపడి ఒక రైతు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం జడ్చర్ల మండలం గంగాపూర్ శివార్లో గల 167 వజాతీయ రహదారిపై చోటు చేసుకుంది. జడ్చర్ల మండలపరిధిలోని చిన్న ఆదిరాల గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ వ్యవసాయ పొలాలవద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులకు డీడీలు చెల్లించారు. ఈ క్రమంలో విద్యుత్ స్తంభాలను తీసుకెళ్లడానికి ట్రాక్టర్ తెచ్చుకోవాలని విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్ సూచించారు. దీంతో రైతులు గ్రామానికి చెందిన ట్రాక్టర్ తీసుకొని విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ట్రాక్టర్లో 11 స్తంభాలను ఎక్కించుకుని గ్రామానికి బయలుదేరారు. చిన్నదిరాల గ్రామానికి చెందిన రైతులు పబ్బతిజంగయ్య (60), ఎద్దుల జంగయ్య (54) ట్రాక్టర్ ట్రాలీలో కూర్చున్నారు. ఈక్రమంలో గంగాపూర్ శివారులోకి చేరుకోగానే అదుపు తప్పి ట్రాక్టర్ ట్రాలీ కిందపడింది. ఈ క్రమంలో స్తంభాలు రైతులపై పడడంతో పబ్బంతి జంగయ్యఅక్కడికక్కడే మృతి చెందగా, జంగయ్యకు తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని జంగయ్య మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన జంగయ్యను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స అందిస్తుండగా అతను కూడా మృతి చెందాడు. కాగా ప్రమాదానికి విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. నిజానికి విద్యుత్ అధికారులే స్తంభాలను రైతుల పొలాల వద్దకు చేర్చాలని పేర్కొంటున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ శాఖఅధికారులు, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కార్మికులకు భద్రత పై కొరవడిన పర్యవేక్షణ.!

- సేఫ్టీ పరికరాలు లేకుండానే బహుళ అంతస్తుల్లో పనులు.! - కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కాంట్రాక్టర్.!
- పనులు జరుగుతున్న ప్రదేశంలోనే చిన్నారులు.! - ఏదైనా ప్రమాదం జరుగుతే పట్టించుకునే నాథుడు కరువు.!
- పనులు తొందరగా పూర్తి చేయాలని నెపంతో అక్రమంగా నాసిరకపు పనుల నిర్వహణ.!
- మెడికల్ కాలేజ్ నిర్మాణ పనుల్లో నాసిరకం పనులపై మరో కథనంతో మీ ముందుకు





**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాలో గత ప్రభుత్వాహయంలో మంజూరైన వైద్య కళాశాల పనుల్లో నాణ్యతకు తిలోదకాలుగా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు, విద్యార్థులకు హాస్టల్స్, పలు క్వార్టర్స్ అంత కలిపి దాదాపుగా 184 కోట్లతో నిర్మాణం చేపడుతున్న పనుల్లో అధికారుల అలసత్వాన్ని ప్రదర్శించడం ఒకవంతైతే.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మరొకటినే చెప్పాలి. నిర్మాణం చేపట్టే క్రమంలో పనిచేసే కార్మికులకు కనీస సేఫ్టీ పరికరాలు లేకుండా పనిచేయించుకుంటున్న కాంట్రాక్టర్లు. ఎవరిదైనా ప్రాణమే.. పోయిన ప్రాణం తిరిగి రాదు కదా.. ముందస్తు జాగ్రత్త లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి జరగరాని ప్రమాదం జరిగితే కారకులు ఎవరు అన్నదానిపై పలువురు కార్మిక నాయకులు పెదవి విరుస్తున్నారు.

***కార్మికులంటే కాంట్రాక్టులకు చిన్న చూపు....!!***

కాంట్రాక్టుల ప్రాణాలే ముఖ్యమని... సాటి మనుషులైనా కార్మికుల ప్రాణాలు ఏమైపోతే తమకేంటి అన్న ధీమాతో వారికి ఎవరి ప్రాణాలైనా అక్కర్లేదన్న చందంగా తయారైంది. కోట్ల రూపాయలతో ఉన్న కాంట్రాక్టులు దక్కించుకొని ఎట్టాగైనా నాసిరకమైన పనులు చేసి లాభార్జన ధ్యేయంగా పైసలు దండుకుంటున్నారు. కానీ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేసి వారికి ఎలాంటి భద్రతా లేకుండా పనులు చేయించుకుంటున్నారు. జిల్లాలో పలు ప్రాంతాల నుంచి అమాయక ప్రజలను మభ్యపెట్టి గుత్తేదారులు కార్మికులను మోసం చేస్తున్నారు. కార్మిక శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ గుత్తేదారులు చేస్తున్న వ్యవహారాలకు రాజకీయ నాయకుల పేర్లను కూడా వాడడం గమనార్హం. కార్మికులకు ఉపాధి కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి గుత్తేదారులు అడవి ప్రాంతంలో గుడిసెలను ఏర్పాటు చేసి అరకొర వసతులు కల్పిస్తూ కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అడవి ప్రాంతం కావడంతో రాత్రి వేళల్లో... విషపూరితమైన విషసర్పాలు.. వివిధ కీటకాలు సంచరిస్తుండడంతో కార్మికుల పిల్లలకు భద్రత కరువైందని ఆవేదన వెల్లుబుచ్చుతున్నారు. అసలే వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు ప్రబలవుతున్న పరిస్థితి నెలకొంది అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దృష్టి సారించి కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిఘ ఉంచి వారికి భద్రత కల్పించాలని వారు వాపోతున్నారు.

***దురుసుగా ప్రవర్తించిన కాంట్రాక్ట్ నిర్వాహకులు...!!***

వైద్య కళాశాల నిర్మాణ పనుల్లో సేఫ్టీ పరికరాలు లేకుండా కార్మికుల పనిచేస్తున్న తీరుపై కాంట్రాక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకుంటున్న ప్రయత్నంలో కాంట్రాక్ట్ నిర్వాహకుడు రామారావు దురుసుగా ప్రవర్తించడం కార్మికుల పట్ల వారు తీసుకుంటున్న రక్షణ బాధ్యత బహిర్గతమవుతుంది. రాష్ట్ర స్థాయిలో నాకున్న పలుకుబడి కింద పేపర్లో రాస్తే భయపడను అనడం ఆయన అహంకారానికి అద్దం పడుతోంది.

## ఆధార్ సెంటర్‌ను ప్రారంభించి సర్టిఫికెట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**పదర, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద ఆదివాసి చెంచు గిరిజనుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ సెంటర్ ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదివారం నాడు ప్రారంభించి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అర్హులైన చెంచు గిరిజనులకు ఆధార్ కార్డులు, కుల, ఆదాయం, స్థానిక, బర్త్ తదితర సర్టిఫికెట్ లేక ప్రభుత్వ పథకాలను పొందలేకపోతున్నారని దీనిని గమనించి ఆదివాసి చెంచు గింజల కోసం వారందరికీ ప్రత్యేకంగా ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆధార్ తో పాటు అవసరమైన అన్ని సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు, ఈ అవకాశాన్ని అర్హులైన ఆదివాసి చెంచు గిరిజనులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు, అదేవిధంగా ఈ సెంటర్ మరో రెండు రోజులు పనిచేస్తుందని నల్లమల ప్రాంతంలోని గీసు గండి, మద్దిమడుగు, ఇప్పలపల్లి, బాపన్ పాడు, మారడుగు, పల్లె రోడ్డు పెంట, పెట్రల్ సేన్, తదితర చెంచు పెంటల నుండి అర్హులైన వారందరూ వచ్చి ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రభుత్వం అందించే ఫలాలు పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారికి సూచించారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ బాబు, ఎమ్మార్వై శేఖర్, ఎంపీడీవో బాలచందర్, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పదర మండల అధ్యక్షులు రామలింగయ్య, చిన్న చంద్రయ్య, యాదవ్, ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశన్న యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య, రాజగోపాల్, మల్లికార్జున్, సుబ్బదాస్, అంజి, అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్‌లో ప్రజావాణి

### - ఎంపీడీవో సుధాకర్ రెడ్డి

**చిన్న చింతకుంట, మేజర్‌న్యూస్,** జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ శాఖల మండల స్థాయి అధికారులు ప్రజా వాణిలో తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేసుకోవచ్చని ఎంపీడీవో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా మండల వివిధ శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని లేని పక్షంలో చర్యలు తప్పని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు

## నేడు సహకార సంఘం సమావేశం

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల కేంద్రంలో గల యన్మన్ గండ్ల సహకార సంఘం వార్షిక సమావేశం ఈరోజు సోమవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రాంగణంలో ఉంటుందని నవాబుపేట్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మాడేమోని నర్సింహులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అందరూ డైరెక్టర్లు,అన్ని గ్రామాల రైతులు,రైతు సంఘాల నాయకులు ప్రజలు హాజరై ప్రభుత్వం రైతులకు అందిస్తున్నటువంటి సదుపాయాలను,పథకాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే పలుఅంశాలు ఈ సమావేశానికి హాజరై తెలుసుకోవాలని కోరారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757